ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:196 ఆదివారం 7-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్..!

(న్యూఢిల్లీ నుంచి)

బిహార్ లో అనర్హులు, నకిలీ ఓటర్లతో పాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియపై రాజకీయ పక్షాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఈ నెల 10వ తేదీన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారులు (సీఈవో)లతో ఈసీ భేటీ!. ఇది రెగ్యులర్ మీటింగ్ అని ఈ సమావేశంలో ఎస్ఐఆర్ తో పాటు గత సమావేశాల మాదిరిగానే అన్ని అంశాలపై చర్చించబోతున్నట్లు ఈసీ వర్గాలు వెల్లడించాయి.

## ట్రంప్ వ్యాఖ్యలపై

# మోడీ స్పందన..



(న్యూఢిల్లీ నుంచి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇండియా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం స్పందించారు. ట్రంప్ స్నేహపూర్వక భావనలను తాను పూర్తిగా గౌరవిస్తానని, వాటికి కట్టుబడి ఉంటానని ప్రదాని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల అధినేతల మధ్య ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది."అధ్యక్షుడు ట్రంప్ మా సంబంధాలపై చేసిన సానుకూల వ్యాఖ్యలను, ఆయన స్నేహభావనను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వాటికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. భారత్, అమెరికా మధ్య ఎంతో సానుకూలమైన, భవిష్యత్ ప్రణాళికలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తనకు ఎప్పటికీ స్నేహితుడేనని, ఇరు దేశాల మధ్య చాలా ప్రత్యేకమైన బంధం ఉందని అన్నారు. అయితే, అదే సమయంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "మోదీ గొప్ప ప్రధానమంత్రి. మేం ఎప్పుడూ స్నేహితులమే. కానీ, ప్రస్తుత తరుణంలో ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా మధ్య అప్పుడప్పుడు కొన్ని సమస్యలు వస్తుంటాయి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు బాగానే సాగుతున్నాయని కూడా ఆయన తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఇటీవల ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ద్వితీయ శ్రేణి టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ కొత్త జాబితా ప్రకారం, బ్రెజిల్ తర్వాత భారత ఎగుమతులపైనే అమెరికా అత్యధికంగా 50 శాతానికి పైగా సుంకాలు విధించింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. ఈ పరిణామాల మధ్యే చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో ప్రధాని మోదీ


Narendra Modi
@narendramodi · Follow
Deeply appreciate and fully reciprocate President Trump's sentiments and positive assessment of our ties.
India and the US have a very positive and forward-looking Comprehensive and Global Strategic Partnership.

పాల్గొన్నారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో ఆయన ఎంతో స్నేహపూర్వకంగా కనిపించారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్న చిత్రాలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలతో మోదీ తన ఐక్యతను ప్రదర్శించారని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం, "అమెరికా... భారత్‌ను చైనాకు కోల్పోయింది" అని ట్రంప్ విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆ తర్వాత తన వ్యాఖ్యలను ఆయనే సరిదిద్దుకున్నారు. "భారత్ రష్యా నుంచి అంత పెద్ద మొత్తంలో చమురు కొనడం నన్ను నిరాశపరిచింది. ఈ విషయాన్ని వాళ్లకు తెలియజేశాను. అందుకే భారీగా 50 శాతం టారిఫ్ విధించాం. ప్రధాని మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి" అని మీడియాకు వివరణ ఇచ్చారు.

## సృజనాత్మకతను

# వెలికి తీయొచ్చు...



పాలకొల్లు, లక్ష్యం న్యూస్

ఎపి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు లఘు చలనచిత్ర పోటీల ద్వారా సామాన్య ప్రజల్లో దాగివున్న సృజనాత్మ కథను వెలికి తీయవచ్చని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 4వ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కలలకు పుట్టిల్లు అయినా పాలకొల్లులో ఎంతో మంది కళాకారులు పాలకొల్లు కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఉందన్నారు. భావితరాలకు కూడా ఈ ఘనతను అందించాలనే ఉద్దేశంతో లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమాజంలో సమస్యలు చూపించడం, పరిష్కార మార్గాలు తెలియజేయడం ద్వారా లఘు చలనచిత్రాలు ప్రజాదారణ పొందుతాయన్నారు. తక్కువ నిడివి గల ఈ లఘు చలనచిత్రాలను చూడడం ద్వారా ఆయురారోగ్యాలు సంక్రమిస్తాయని అన్నారు. ఎంతోమంది నటీనటులు తెర పైకి రావడానికి ఇదో వేదికని చెప్పారు. ప్రశాంత వర్మ కూడా ఈ వేదిక ద్వారా తెరపైకి రావడం ఈ లఘు చలనచిత్రాల ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ఫిలింనగర్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీ చేగుండు వెంకట హరి రామ జాగయ్యను మంత్రి రామానాయుడు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు

# శాప్ చైర్మన్ అభినందన



తిరుపతి: లక్ష్యం న్యూస్

నేషనల్ కరాటే, కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో రాణిస్తున్న తిరుపతికి చెందిన పలువురు క్రీడాకారులను శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారు. ఈ సందర్భంగా కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణులు దొడ్డ విద్యశ్రీ, దొడ్డ విష్ణు ప్రియ, సి. జానవి, కరాటే క్రీడాకారుడు డి. అభినాధ్‌లు ఆయా అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి శాప్ చైర్మన్‌ను శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వారు సాధించిన విజయాలను వివరించారు. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకూ జరిగిన చిల్డ్రన్స్ అండ్ క్యాడెట్స్ నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, ఆగస్టు 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరింతగా మెరుగ్గా రాణించి అత్యధిక పతకాలు సాధించాలని అభినందించారు.

## జగన్ ప్రచారంలో

# నిజంలేదు..



మంగళగిరి లక్ష్యం న్యూస్

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలు స్థాపించినట్లు ప్రచారం చేసినప్పటికీ, కేవలం 5 కాలేజీల (విజయనగరం, మచిలీపట్టణం, ఏలూరు, రాజమండ్రి, నంద్యాల) నిర్మాణం మాత్రమే ప్రారంభించి, అవి కూడా అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో, గత జగన్ ప్రభుత్వం అవినీతి, నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న వైద్య వ్యవస్థను సంస్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని, కరోనా సమయంలో దాని పరిణామాలు ప్రజలు చూశారని, జగన్ అవినీతి వల్ల వేలాది ప్రాణాలు అకారణంగా కోల్పోయాయని ఆరోపించారు. వైద్య రంగ నిధులను దుర్వినియోగం చేసి జగన్ తన ధనదాహాన్ని తీర్చుకున్నాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తోందన్నారు. గతంలో 14 సంవత్సరాల తన పరిపాలనలో 22 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడు గారిదే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో 10 కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 8,480 కోట్లు అంచనాలతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఖర్చు చేసింది కేవలం 1,451 కోట్లు మాత్రమే. అందులోను 975 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులని వెల్లడించారు. కేంద్రం రూ. 975 కోట్లు ఇచ్చినప్పటికీ, జగన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో సైతం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించిన రూ. 168 కోట్ల రూపాయల పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. నేషనల్ మెడికల్ కమీషన్ వారు జగన్ రెడ్డి హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు, అధ్యాపక నియామకాలలో లోటుపాట్లని తీవ్రంగా ఎత్తి చూపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

## జగన్ తెచ్చిన కాలేజీలను

# అమ్మేస్తున్నారు..

తాడేపల్లి: లక్ష్యం న్యూస్

మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ,జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, వాటి ప్రైవేటీకరణ వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేసేందుకే ఈ కుట్ర పన్నుతున్నారని రజని విమర్శించారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఉండాలన్న గొప్ప లక్ష్యంతో జగన్ ఈ కాలేజీలను ప్రారంభించారని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి రజని గుర్తుచేశారు. "పేదలకు ఉచితంగా వైద్యం, పరీక్షలు అందించాలనేది జగన్ ఆలోచన. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కాలేజీలను అమ్మకానికి పెడితే పేద ప్రజల పరిస్థితి ఏమిటి? కోట్లు ఖర్చు పెట్టి చదివించే స్థోమత మధ్యతరగతి కుటుంబాలకు ఉంటుందా?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. కాలేజీల కోసం సేకరించిన భూములను కూడా ప్రైవేటుపరం చేయడం వెనుక భారీ స్కాం ఉందని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కాలేజీలను తిరిగి ప్రభుత్వపరం చేయడమే కాకుండా, ఈ కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా, దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని రజని ఆరోపించారు. "లక్షలాది మందికి ప్రాణదానం చేసిన సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ. 4 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు" అని ఆమె మండిపడ్డారు. ఈ పథకాన్ని ప్రైవేటు బీమా కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నంలోనూ మరో స్కాం ఉందని ఆమె ఆరోపించారు. "రాష్ట్ర ప్రజలను 120 ఏళ్లు బతికిస్తానని చెప్పే చంద్రబాబు, ముందు తురకపాలెంలో జరుగుతున్న మరణాలను ఆపాలి. డబ్బా మాటలు కట్టిపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంపై దృష్టి పెట్టాలి" అంటూ విడదల రజని ప్రభుత్వానికి హితవు పలికారు.



## రైతు సమస్యలపై కూటమి సర్కార్ మొద్దునిద్ర



తాడేపల్లి: లక్ష్యం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ రైతు సమస్యలపై మొద్దునిద్ర పోతోందని, అన్నదాతల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ ఆందోళనలు చేపట్టనుందని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఈ మేరకు శనివారం పార్టీ నాయకులతో కలిసి 'అన్నదాత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు కనీసం అవసరమైన మేరకు యూరియాను కూడా అందించలేని ఒక అసమర్థ పాలనను చూస్తున్నామని మండిపడ్డారు. కృత్రిమ కొరతను సృష్టించి, యూరియా బ్లాక్ మార్కెట్ దందాతో కూటమి నేతలు రూ. కోట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గమైన ఈ ప్రభుత్వం మెడలు వంచి, రైతులకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...రైతు సమస్యల విషయంలో మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొల్పడం కోసం వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తారీఖున పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్డీవో కేంద్రాల వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేసిన అనంతరం ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, రైతుసంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. దీనికి సంబంధించిన 'అన్నదాత పోరు' పోస్టర్ ను ఆవిష్కరించడం ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకువెళుతున్నాం. అన్ని జిల్లా కేంద్రాల్లో ఇదే పోస్టర్ లాంచ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. నియోజకవర్గ కేంద్రాల్లో, మర్నాడు అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్ ఆవిష్కరించడం జరుగుతుంది. రైతులు, వ్యవసాయ సంఘాలతో కలసి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన గళాన్ని వినిపిస్తాంసజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## ఏపీ లిక్కర్ కేసులో

# కీలక మలుపు..

తాడేపల్లి లక్ష్యం న్యూస్

ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మే 13న బాలాజీ గోవిందప్పను అరెస్ట్ చేయగా ఆయన 117 రోజులుగా జైల్లో ఉన్నారు. మే 16న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలను సిట్ అరెస్ట్ చేయగా 113 రోజులుగా జైల్లో ఉన్నారు. సిట్ భేతాల కథలు ఇక చెల్లవు: వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి "సిట్ భేతాల కథలు ఇక చెల్లవు. కోర్టులో న్యాయమే జరుగుతుంది. లేని లిక్కర్ స్కాంని ఉన్నట్టు చూపించే ప్రయత్నం సిట్ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం వాంగ్మూలాలతో కేసు నడిపించాలని చూస్తున్నారు. అరెస్టు అయినవారెవరి మీదా సిట్ సాక్ష్యాలు చూపించలేక పోయింది. కేవలం భేతాళ కథలతోనే ఇప్పటిదాకా కేసును నడిపారు. లేని లిక్కర్ స్కాంని ఉన్నట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నారు" అని మనోహర్‌రెడ్డి అన్నారు. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డిలకు బెయిల్ వచ్చింది. సహ నిందితుల వాంగ్మూలాలతోనే అరెస్టులు జరుగుతున్నాయి. ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధం. సిట్ దర్యాప్తు అంతా బెదిరింపులతోనే సాగుతోంది. తాజాగా సజ్జల భార్గవ, అనిల్‌రెడ్డిల పేర్లను కూడా ఇరికించే ప్రయత్నం సిట్ చేస్తోంది. అసలు బ్యాంకు ఖాతాలు కూడా లేని భార్గవ మనీరూటింగ్ ఎలా చేస్తారు?. సిట్ చెప్పే భేతాల కథలు ఏవీ కోర్టు ముందు నిలపడవు" అని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.

# 18 నుంచి అసెంబ్లీ

**విజయవాడ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు

# సంపాదకీయం

## 150 ఏళ్లు బతకొచ్చా మనిషి ..

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య అమరత్వం గురించి చర్చకు రావడం ఆసక్తిని రేపుతున్నది. అవయవ మార్పిడి ద్వారా ఎవరికైనా అమరత్వం సాధ్యమేనా? ఈ ఆసక్తికర చర్చ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగింది.బీజింగ్‌లో మిలిటరీ కవాతు సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న వేళ చర్చకు వచ్చిన అనూహ్యమైన అంశమిది.పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించారు.''మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నా యవ్వనవంతులు అవుతున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచొచ్చు""ఈ శతాబ్దంలో మనిషి 150 ఏళ్లవరకు జీవించడం కూడా సాధ్యం కావచ్చని అంచనా వేస్తున్నారు'' అని కూడా ఆయన చెప్పారు.షాంఘై సదస్సు సందర్భంగా బీజింగ్‌లో నిర్వహించిన మిలిటరీ కవాతు సందర్భంగా భేటీ అయిన ఈ ఇద్దరు అవయవాల మార్పిడి అంశంపై హా ట్ మైక్‌లో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించడం గమనార్హం.'ఇటీవలే మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నప్పటికీ యవ్వనవంతులుగానే కనిపిస్తున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరం చేసి అమరత్వం సాధించేందుకు అవయవాల మార్పిడి ఉపయోగపడుతుందేమో' అని పుతిన్ వివరించారు. అయితే ఈ విషయాలేవి బయటికి రాకుండా వారిద్దరు చిరునవ్వుతో ఏదో సరదా సంభాషణ జరుగుతున్నట్లుగా నటించారు.కానీ సామాజిక మాధ్యమం పుణ్యమా అని వీరి మాటలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం పుతిన్, జిన్‌పింగ్‌ల వయస్సు 72 ఏళ్లు. ఈ ఇద్దరు తమ దేశాలకు శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని తాపత్రయపడేవాళ్లే. తన అధికారం నిలబెట్టుకోవడం కోసం పుతిన్ 2036 వరకు, అంటే అతనికి 83 సంవత్సరాలు వచ్చే వరకు రష్యాకు అధ్యక్షుడిగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చేయడం గమనార్హం.మరోవైపు జిన్‌పింగ్ కూడా 2018లోనే చైనా అధ్యక్ష పదవికి కాలపరిమితి తొలగించి బతికున్నంత వరకు తానే అధ్యక్షుడిగా ఉండేలా వీలు కల్పించుకున్నారు. బతికినంత కాలం తామే అధ్యక్షులుగా కొనసాగాలని భావించిన వీళ్లు అమరత్వం గు రించి మాట్లాడుకోవడం పెద్ద విషయమే కాదు. మరి అవయవ మార్పిడి తో అమరత్వం సాధ్యమేనా అన్న విషయం ఆరా తీస్తే.. అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయి.ఎన్‌హెచ్‌ఎస్ బ్లడ్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రకారం.. గత 30 సంవత్సరాల్లో ఒక్క యూకేలోనే అవయవ మార్పిడి ద్వారా లక్ష మంది ప్రాణాలను రక్షించినట్టు తె లుస్తోంది.జర్నల్ ఆఫ్ మెడికల్ ఎకనామిక్స్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం మూత్రపిండాల సగటు ఆయుర్దాయం 15 నుంచి 20 సంవత్సరాలు, కాలేయం 20 సంవత్సరాలు, గుండె 15 సంవత్సరాలు, ఊ పిరితిత్తులు 10 సంవత్సరాలు అని తేలింది.పుతిన్, జిన్ పింగ్‌లు కూడా బహుశా బహుళావయాల మార్పిడి గురించే మాట్లాడుకొని ఉంటారు. చివరగా ఇదే సైనిక కవాతు ప్రదర్శనలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అయితే పుతిన్ భేటీ అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ఆశ్చర్యపరిచాయి.కిమ్ వెళ్లిపోగానే.. వారు కూ ర్చున్న ప్రదేశం వద్దకు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని అదే పనిగా శుభ్రం చేస్తే, మరొకరు ఆయన వాడిన గ్లాస్‌ను జాగ్రత్తగా తీసుకెళ్లిపోయాడు.కిమ్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లే కుండా, ఆయన డీఎన్ఏ ఎవరికీ చిక్కకుండా ఇలా వ్యవహరించి ఉ ంటారు. ఇప్పుడు శరీరం తిరస్కరించని అవయవాలను సృష్టించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇందుకోసం జన్యుమార్పిడి చేసిన పందులను దాతలుగా వినియోగిస్తున్నారు.మానవ శరీరానికి సరిపోయే ట్రాన్స్‌ప్లాంటెడ్ అవయవాన్ని తయారుచేసేందుకు సీఆర్ఐఎస్‌పీఆర్ అని పిలిచే జన్యు ఎడిటింగ్ సాధనంతో పందిలోని కొన్ని జన్యువులను తొలగించి, మానవ జన్యువులను జోడించారు.ఇందుకోసం ప్రత్యేకమైన పందులను పెంచుతున్నారు. వాటి అవయవాల సైజు మనుషులకు సరిపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు.ఈ రంగం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నా, గుండె, కిడ్నీ ఆపరేషన్లు జరిగిపోయాయి. ఈ ఆపరేషన్ల కోసం అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్ రంగంలో మార్గదర్శకులుగా నిలిచిపోతారు. వారిద్దరూ మరణించినప్పటికీ ఒక జాతికి చెందిన కణాలు, కణజాలాలు, అవయవాలను మరో జాతిలోకి ప్రవేశపెట్టడానికి ఉపయోగపడే అడ్వాన్స్ జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సహాయకారులుగా నిలిచారు.మరోపక్క మానవ కణాలనుంచే కొత్త అవయవాలను సృష్టించే పద్ధతి కూడా పెరుగుతోంది. శరీరంలోని ఏ కణంలోనైనా, కణజాలంలోనైనా పెరిగే సామర్థ్యం స్టెమ్ సెల్స్‌కు ఉంది.డిసెంబర్ 2020 లో యూకే పరిశోధకులు (యుసిఎల్ ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్) మానవ రోగ నిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన థైమస్‌ను సృష్టించడంలో విజయం సాధించారు. మూలకణాలు, బయో ఇంజినీరింగ్ స్కాఫోల్డ్ సాయంతో దీన్ని రూపొందించారు. దీనిని ఎలుకలకు అమర్చినప్పుడు, ఇది బాగా పనిచేస్తున్నట్టు కనిపించింది.రోగి కణజాలం నుంచి మూలకణాలను ఉపయోగించి మానవ పేగులోని ఒక భాగాన్ని పెంచినట్లు లండన్‌లోని గ్రేట్ ఆర్మండ్ స్ట్రీట్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సాంకేతికత ఏదో ఒక రోజు పిల్లల పేగులలో సమస్యలను పరిష్కరించడానికి బాటలు పరుస్తుంది. కానీ ఈ పరిశోధన వ్యాధుల చికిత్స కోసమే కానీ, ప్రజల ఆయుర్దాయాన్ని 150 సంవత్సరాలకు పెంచడానికి కాదు.గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌తో భేటీ అయిన అనంతరం ఇలాంటి జాగ్రతలే తీసుకున్నారని సమాచారం.ఆయన మలాన్ని తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఒక సూట్‌కేసుతో బాడీగార్డులు రావడం గ మనార్హం. తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటపడ కుండా ఉండేందుకే ప్రపంచ నేతలు ఇలా జాగ్రత్తలు పాటిస్తున్నారేమో!

## చంద్రగ్రహణం వల్ల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కవాట బంధనం ( మూసివేసి ఉంచుట)





**ఇంద్రకీలాద్రి: లక్ష్యం న్యూస్ 06/09/2025**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం విజయవాడ రేపు ఆదివారం రాహు గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం మూసి వేయుట జరుగుతుంది.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సోమవారం ఉదయం వరకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ప్రధాన ఆలయము ఉపాలయాలను మూసివేసి ఉంచుతామని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహనది గారి తెలియజేశారు చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థానంలో ఆదివారం జరుగు పంచ హారతులు వివిధ రకాల సేవలు రద్దు చేస్తున్నట్లు సోమవారం ఉదయం జరుగు సుప్రభాత సేవ ఖడ్గమాల నవగ్రహ హెూమము గణపతి హెూమము లాంటి ఆర్జిక సేవలను రద్దు చేయడం జరుగుతుంది అని దేవస్థానమును సోమవారం తెల్లవారుజాము మూడు గంటల నుంచి స్నాప్నాభిషేకము, అర్చన దేవస్థానం శుద్ధి కార్యక్రమం ముగిసిన తర్వాత 8:30 నుంచి సర్వదాసు ఉంటుందని కార్య నిర్వహణ అధికారి తెలియజేయడం జరిగింది .

## నందిగామలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ 35వ వార్షికోత్సవ మహా అన్నదాన కార్యక్రమం..



**నందిగామ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్ :** నందిగామ పట్టణం మెయిన్ సెంటర్‌లో శుక్రవారం నాడు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 35వ వార్షికోత్సవ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రధాన అతిథిగా పాల్గొని, భక్తులకు అన్నదానం చేశారువినాయక చవితి సందర్భంగా శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన ఈ కార్యక్రమం, సాంప్రదాయ వైభవంతో కూడిన సామాజిక సేవా కార్యక్రమంగా నిలిచింది.

### శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానపు దసరా మహెూత్సవాలను

# రాష్ట్ర పండగ నిర్వహించాలి

**ఇంద్రకీలాద్రి లక్ష్యం న్యూస్ 06/09/2025:**

గత టిడిపి ప్రభుత్వం హయాంలో దసరా పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వమే ప్రభుత్వ సొంత ఖర్చులతో దసరా మహెూత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించడం జరిగింది.కానీ ప్రభుత్వాలు మారాయి గాని కార్యచరణ అమలకు నోచుకోలేదు తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. దసరా రాష్ట్ర పండగ అనీ ప్రభుత్వం ప్రకటించిన ప్రకటనలు ప్రకటనగానే మిగిలిపోయాయి . ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కొలువై ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం దసరా మహెూత్సవాలను ప్రభుత్వ పండగ గా గుర్తించి ప్రభుత్వ సొంత ఖర్చులతో నిర్వహించాలని అమ్మవారి భక్తులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు .దుర్గమ్మ సొమ్మంటే అందరికీ అలుసా ?రాష్ట్ర పండుగగా నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం అమ్మవారి కానుకల సొమ్ము ఎందుకు ? దసరా నవరాత్రుల్లో ఇండెంట్ పెట్టి అమ్మ సొమ్ము స్వాహా చేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖలు !!! దసరాకు ప్రభుత్వ శాఖల ఇండెంట్ ఖర్చు రూ.4 కోట్లుకార్పొరేషన్, పోలీసు, మత్స్యశాఖ, ఇరిగేషన్, విద్యుత్ అన్ని శాఖలు వాటి విధులు అవి నిర్వహించడానికి అమ్మవారి సొమ్ము కోరుకుంటున్నాయి .4,500 మంది పోలీసులు దసరా మహెూత్సవాల్లో విధులు నిర్వహించడానికి వారికి ఖర్చు కోటి రూపాయలు దసరా నవరాత్రుల్లో అయ్యే ఖర్చులో పెద్ద భాగం వీరికి అవుతుంది .తిరుమల బ్రహ్మోత్సవాల్లోనూ ఈ పద్ధతి లేదు!!ఏటా దుర్గమ్మ దసరా మహెూత్సవాలకు మాత్రం ఈ ఖర్చు తప్పడం లేదు అమ్మవారికి భక్తుల ద్వారా వచ్చే కానుకుల ఆదాయానికి కోత

**మునిసిపల్ కార్పొరేషన్ కు రూ.అరకోటి**

ఇంద్రకీలాద్రి దిగున ప్రాంతాలు, రోడ్లు, స్నాన ఘాట్లు, పార్కింగ్ ఏరియాలు, టికెట్ ప్రసాద కౌంటర్ల దగ్గర పారిశు ధ్య పనులను, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తుంది. ఈ పనులు చేయటం కార్పొరేషన్ బాధ్యత. ఇందుకోసం శ్రీదుర్గామల్లేశ్వర దేవస్థానం - లక్షలు



చెల్లించాలని ఇండెంట్ పెట్టడం ఎంతవరకు సబబు కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో పనిచేయని పర్మెనెంట్ ఉద్యోగులు భారీగా ఉన్నారు. మస్తరు వేయించుకుంటూ తమ స్థానంలో జీతాలకు వేరేవారిని పెట్టుకుని పనిచేయిస్తుంటారు. అలాంటి వారితో కనీసం దసరా ఉత్సవాల్లో అయినా పనిచేయించాల్సింది పోయి దేవస్థానాన్ని డబ్బు అడగడం ఎంతవరకు కరెక్ట్ అనే వాదన వినిపిస్తోంది.ఈ దసరా ఉత్సవాల్లో 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు దేవస్థానానికి సమాచారం ఇచ్చాడు. కిందటి ఏడాది పోలీసు శాఖకు దేవస్థానం రూ.96 లక్షలు చెల్లించింది. ఈ ఏడాది వారి ఇండెంట్ బడ్జెట్ రూ.కోటికి పెరిగింది. తిరుమల బ్రహ్మోత్సవాల్లో కూడా వందల సంఖ్యలో తప్ప వేలసంఖ్యలో పోలీసులు. ఉండరు. అలాంటిది 4,500 మంది ఎందుకో తెలియని పరిస్థితి దుర్గమ్మ సొమ్మంటే అంతా నిర్లక్ష్యమా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు

**రాష్ట్ర పండుగగా నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం కానుకల సొమ్ము ఎందుకు ?**

4,500 మంది పోలీసులే ఎక్కువ.. వారికి రూ. కోటి ఖర్చా..దీనికోసం రాష్ట్ర నలుమూలల నుంచి ఆయా స్టేషన్ల నుంచి పోలీసులను రప్పిస్తున్నారు. తెలంగాణ లో జరిగే సమ్మక్క సారక్క జాతరకు ఇంతకంటే ఎక్కువ సంఖ్యలోనే పోలీసులు విధులు నిర్వహిస్తారు. కానీ, అక్కడి కమిటీ వారికి నయాపైసా చెల్లించదు.అమ్మ సొమ్మంటే అందరికి అలుసే ఉన్న దానికి, లేనిదానికి వృధాగా ఖర్చు పెడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా ఇండెంట్ పెట్టడం చూస్తే ఇది నిజమేననిపిస్తుంది. ఇంద్రకీలాద్రిపై 11 రోజుల పాటు జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు రాష్ట్రస్థాయి పండుగ. దీని ప్రభుత్వంలోని ఏ శాఖ అయినా ఉచితంగా విధులు నిర్వహించాలి. సేవ చేసుకునే సేవాభాగ్యంగా భావించాలి. అలా కాకుండా విధులు నిర్వహిస్తున్నందుకు. రూ. కోట్లులో దేవస్థానం నుండి తీసుకోవడం విడ్డూరంగా ఉంది. ఈ ఉత్సవాలకు ఈ విదంగా రూ. కోట్ల దేవస్థాన నిధులు వివిధ శాఖలు తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**మత్స్యశాఖ ఇండెంట్ రూ.35 లక్షలట..!**

మత్స్యశాఖ 35 లక్షలకు ఇండెంట్ పెట్టింది. ఫెర్రీ ఘాట్ దగ్గర ఈతగాళ్లను పెట్టడంతో పాటు లైఫ్ జాకెట్లు, రేడియం స్టిక్కర్లు, ఇతర స్టేషనరీ కొనుగోలు కోసం ఈ ఇండెంట్ పెట్టడ గమనార్హం. దసరా ఉత్సవాలకు, ఫెర్రీ ఘాట్ కి సంబంధమేమిటో అర్థంకాని పరిస్థితి. ఉత్సవాలకు నదిలో కార్యక్రమాలేవీ కూడా జరగవు. కిందటి ఉత్సవాల్లోనూ రూ 35 లక్షలు తీసుకున్నారు. అప్పుడు కొన్న డ్రైవ్ జాకెట్లు, రేడియం స్టిక్కర్లు అన్ని అమ్మవారి సొమ్ముతో కొనుగోలు చేశారు.దుర్గమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు వస్తున్నాయంటే అన్ని శాఖలకు పండుగే, చక్కగా చుట్టాలు పక్కాలతో దర్శనాలు చేసుకోవడం, దసరా అయిన తర్వాత చక్కగా అమ్మవారి సొమ్ముని ఇండెంట్ రూపంలో పెట్టి చెక్కులు రూపంలో తీసుకుని వెళ్ళిపోతున్నారు.

కాబట్టి ఇప్పటికైనా అమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, నిధులు కేటాయించి ప్రభుత్వంలోని శాఖలు తమ బాధ్యతగా స్వచ్ఛంద సేవ (ఉచిత) సేవ చేయాలని అమ్మవారి మూలధనం కాపాడాలని, అమ్మవారి భక్తులు, హిందూ సంఘాలు కోరుకుంటున్నాయి.

## రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణనీ కచ్చితంగా అడ్డుకుంటాం

**విజయవాడ సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్ )::**

ప్రైవేటీకరణనీ అడ్డుకోవడానికి త్వరలోనే కార్యాచరణ సిద్ధం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం ు కాంగ్రెస్ పార్టీ %ాదీజ% స్టేట్ ప్రెసిడెంట్ శొంటి నాగరాజురాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అనేది దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు శొంటి నాగరాజు అన్నారు..దీనివలన చంద్రబాబు ఏమి సాధించాలనుకుంటున్నది ఏంటో చెప్పాలని నాగరాజు డిమాండ్ చేశారు..అన్ని కళాశాలలు ప్రైవేట్ పరం అయిపోతే విద్యార్థులు ఒత్తిడి కి గురయ్యే అవకాశం ఉందని ప్రశాంతంగా ఎవరూ చదువుకోలేరని నాగరాజు అన్నారు..అలాగే దీని వలన ఒక వర్గానికి చెందినవారికి మాత్రమే మేలు జరుగుతుంది తప్ప వేరే లాభం ఏమి ఉండదని శొంటి నాగరాజు అన్నారు..ఎన్నికల సమయం లో సూపర్ 6 హామీలు అమలు చేయడానికి ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం ,మెడికల్ కళాశాలల నిర్వహణ



నుంచి తప్పించుకోవడానికి ప్రైవేటీకరణ అంశం లేవనెత్తారని,చంద్రబాబు ప్రతి దానిని ప్రైవేట్ పరం చేయడానికే మొగ్గు చూపుతారని అది ఆయనకి ఒక అలవాటు గా మారిందని శొంటి నాగరాజు మండిపడ్డారు..ప్రైవేటీకరణ చేయడం ద్వారా మెడికల్ కళాశాలలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి మారిపోయి విద్యార్థులకి మరింత భారం అవుతాయని , ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తాం అన్న నిర్ణయం తీసుకున్నారంటే ప్రభుత్వం వాటి నిర్వహణ భరించలేకపోతున్నాం అని ఒప్పుకోవడమేనని శొంటి నాగరాజు ధ్వజమెత్తారు..చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయాన్ని విద్యార్థులు ఎవరూ స్వాగతించడం లేదన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించాలని శొంటి నాగరాజు గుర్తు చేశారు..చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయాన్ని కచ్చితంగా అడ్డుకుని తీరతామని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఈ విషయం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని దానికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తామని శొంటి నాగరాజు స్పష్టం చేశారు..

## విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

### ఎంపీఎల్ మోడల్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ

**నరసరావుపేట సెప్టెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో అల్లూరి సీతారామరాజు ఎంపీఎల్ మోడల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సరదాగా పాఠాలు కూడా బోధించారు ఎమ్మెల్యే తన సందర్శనలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందా ఉపాధ్యాయులు





సమయపాలన పాటిస్తున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా రిజిస్టర్ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యా ప్రక్రియను సమీక్షించారు అదే విధంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై కూడా ఆయన దృష్టి సారించారు తరగతి గదిలోకి ప్రవేశించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు విద్యార్థులతో సరదాగా సంభాషిస్తూ వారికి పాఠాలు బోధించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఎమ్మెల్యే యొక్క ఈ చొరవ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు ఉపాధ్యాయులకు కూడా ప్రోత్సాహాన్ని అందించింది ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు కూడా పాల్గొన్నారు పాఠశాలలో విద్యా నాణ్యత మరియు సౌకర్యాలను మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సానుకూల వాతావరణాన్ని సృష్టించింది.

## పేదల వైద్యశాలాల ఏర్పాటు & అభివృద్ధికి రూ. 8 కోట్ల 15 లక్షలు మంజూరు

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ...

**పొన్నూరు సెప్టెంబర్ 6 (లక్ష్యం న్యూస్ ):**

నియోజకవర్గంలో 13 నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 13౫55 లక్షలు = 7 కోట్ల 15 లక్షలు మంజూరు...అలాగే మరో 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులకు 6౫25 లక్షలు = 1 కోటి 50 లక్షలు మంజూరు... నిరుపేదల వైద్యంకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తుంది. ప్రస్తుత సమాజంలో వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయినవి. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో వైద్యశాల నిర్మించి పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ గత పాలకుల అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోయింది. వైద్యశాల నిర్వహించడానికి వైద్య సేవలు అందించడానికి సరైన మౌలిక వసతులు లేకుండా పోవడంతో పేదలకు ఉచిత వైద్యం అందుబాటులో లేని పరిస్థితులు గత పాలకుల వల్ల ఏర్పడ్డాయి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు గ్రామాలలో వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చాం ఈ హామీలను అమలు చేసే ప్రక్రియల భాగంగా... నియోజకవర్గంలో నూతనంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)

- పెదకాకాని మండలంలో పెదకాకాని -1

-చేబ్రోలు మండలంలో చేబ్రోలు - 2 %ు% 3, మంచాల, నారాకోడూరు - 1 %ు 2,

శ్రీరంగాపురం, సుద్దపల్లి, వడ్లమూడి...

పొన్నూరు మండలంలో ఆరమండ, బ్రాహ్మణ కోడూరు, నండూరు, పచ్చలతాడిపర్రు గ్రామాలలో 13 నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి రూ. 7 కోట్ల 15 లక్షలు మంజూరు...

నియోజకవర్గంలో 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)౫ మరమ్మత్తులు %ు%



అభివృద్ధికి రూ. 1 కోటి 50 లక్షలు మంజూరు...

పెదకాకాని మండలంలో నంబూరు - 1, పెదకాకాని - 2... చేబ్రోలు మండలంలో చేబ్రోలు - 4, శలపాడు... పొన్నూరు మండలంలో దొప్పలపూడి, ములుకుదురు... గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు మరియు అభివృద్ధికి 1 కోటి 50 లక్షలు మంజూరు... కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతకు నిదర్శనమే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు....

## జనసేన నేత రామిశెట్టి వాసుకి (మెగా) చిరు సత్కారం



**నరసరావుపేట సెప్టెంబర్ 06 (లక్ష్యం న్యూస్):** ఇటీవల నరసరావుపేట మండలం కేసానుపల్లి లో గల ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో ఆగస్టు 25 26 పల్నాడు గట్కా ట్రెనింగ్ క్యాంపుని నిర్వహించారు ఈ ట్రెనింగ్ క్యాంపు కి పల్నాడు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు రెండో రోజు నరసరావుపేట జనసేన పార్టీ 28వ వార్డు ఇంచార్జ్ రామిశెట్టి వాసు 200 మంది విద్యార్థులకు భోజనానికి సహకరించారు. ఈ యొక్క సందర్భంగా శు క్రవారం నరసరావుపేటలోని లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ నందు రామిశెట్టి వాసు కార్యాలయంలో పల్నాడు జిల్లా గట్కా అసోసియేషన్ చైర్మన్ జి.అఖిల్ మా ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా. స్వర్ణ నాగరాజు రామిశెట్టి వాసుని శాలువాతో సత్కరించి మేమెంట్ అందజేశారు. రాబోవు రోజుల్లో కూడా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద ఉన్నటువంటి అభిమానం తో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని రామిశెట్టి వాసు తెలియజేశారు.

# నరసరావుపేటలో నూతన బోరింగ్ పంపుల ప్రారంభోత్సవం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట సెప్టెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం నరసరావుపేటలో నూతనంగా నిర్మించిన బోరింగ్ పంపులను ప్రారంభించారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వద్ద ఒకటి, చంద్రబాబు నాయుడు కాలనీ వద్ద రెండు ఎస్ ఆర్ కే టి కాలనీ వద్ద రెండు బోరింగ్ పంపులను ప్రారంభించారు. గత నెల రోజుల క్రితం చిలకలూరిపేట ఆశిష్ట స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఈ బోరింగ్ పంపుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆశిష్ట స్వచ్ఛంద సంస్థ సమర్థవంతంగా పని చేసి, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేసింది. ఈ పంపులు స్థానిక పేద ప్రజల మంచినీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పేద ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో ఎన్నారైలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) విధానంలో భాగంగా స్థానిక సంస్థలు, వ్యక్తులు సహకారం అందించాలని కోరారు.ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు, ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అదే సమయంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలు ప్రజోపయోగ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ బోరింగ్ పంపుల నిర్మాణం వంటి కార్యక్రమాలు స్థానికులకు మంచినీటి సమస్యను పరిష్కరించడంలో దోహదపడనున్నాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశిష్ట స్వచ్ఛంద సంస్థ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

### గుంటూరులోని స్థానిక కలెక్టరేట్ లో జరిగిన

# డిసిసి, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశం...



**గుంటూరు సెప్టెంబర్ 6 (లక్ష్యం న్యూస్ )::**
గుంటూరులోని స్థానిక కలెక్టరేట్ లో శంకరన్ మీటింగ్ మినీ హాల్లో జరిగిన డిసిసి, డి ఎల్ ఆర్ సి సమీక్ష సమావేశాన్ని సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు శనివారం నిర్వహించారు.లి

**పెమ్మసాని కామెంట్స్**

- కౌలు రైతులు, %మీావీజు%, ఎడ్యుకేషన్ లోన్లు అలాగే ప్రధానమంత్రి గారు తీసుకొచ్చిన సూర్యఘర్, విశ్వకర్మ తదితర స్కీమ్స్ సంబంధించినవి ఉన్నాయి
- అయితే వాటికి సంబంధించిన రుణాలు పూర్తిస్థాయిలో అందడం లేదు.
- వాటికి సంబంధించిన సమస్యలు కారణాలు ఏమిటి అనేవి..
- బ్యాంకర్లకు అందుతున్న అప్లికేషన్లు డేటా సంబంధిత వివరాలు ఎలాంటి కారణాలు ఆగుతున్నాయి అనేదానిపై చర్చించాము
- ముఖ్యంగా ఎడ్యుకేషన్ లోన్స్ జిల్లాలో చాలా తక్కువగా రుణాలు ఇచ్చారు. దాని గల కారణాలపై మాట్లాడాము.
- అలాగే కౌలు రైతులకు సంబంధించి యజమానులు ఎక్కువగా రుణాలు తీసుకున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. అందుకే కౌలు రైతులకు ఇవ్వలేకపోతున్నాం అంటున్నారు.
- ఇలాంటి చాలా అంశాలపై ఈ సమావేశంలో చర్చించాము.
- గుంటూరు జిల్లాలో ఉన్నటువంటి పబ్లిక్ ప్రైవేట్ యాంకర్ అధికారులు అందరితో రివ్యూ సమావేశా ఏర్పాటు చేశాము
- రైతులు క్రాప్ లోన్ చెల్లించే విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆ సమయంలో లోన్లు కట్టలేకపోవచ్చు.
-అలాంటి లోన్లు కొన్నిసార్లు బ్యాంకర్లకు రాకపోయినా సరే సిద్ధమై బ్యాంకర్లు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది.
-ప్రజలకు ఈ స్కీమ్స్, రుణాలపై ప్రత్యేకమైన అవగాహన కల్పించాలి.
- రుణాల విషయంలో టెక్నికల్ సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంటుంది.
- కొన్ని బ్యాంకులు అయితే రుణాల మంజూరులో చాలా వెనుకబడి ఉన్నాయి.
- ఆ సమస్యల అన్నింటిని బ్యాంకులో త్వరితగతిన పరిష్కరించుకోవాలి. లేకపోతే పబ్లిక్ సెక్టార్లలో ఆయా వివరాలు చూపించి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాల్సి ఉంటుంది.
- పేదలకు, ప్రజలకు ఉపయోగపడేలా బ్యాంకర్ల పాలసీలు పనిచేయాలి.
- ప్రజలకు ఎవరైతే సరైన సర్వీస్ అందిస్తున్నారు అలాంటి బ్యాంకర్లనే మేము అయినా ప్రమోట్ చేస్తాము.
-అప్పుడే ప్రజలైనా, పేదలైనా, రైతులైనా ఆనందంగా ఉంటారు.
- గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారు ఏవైనా స్కీమ్స్ అమలు చేస్తున్నారంటే ఎంతో ప్రాధాన్యమిచ్చే అమలు చేస్తారు.
- అలాంటి వాటినే సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులు మన అందరిపై ఉంటుంది.

**తెనాలి శ్రావణ్ కుమార్ కామెంట్స్**

- కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరులో బ్యాంకర్లు సహకరించాలి
- బ్యాంకుల భారీగా రివ్యూ చేసుకుంటే ఏ ఏ బ్యాంకుల్లో సమస్యలు ఉన్నాయో స్పష్టమయ్యాయి.
- కొన్ని బ్యాంకుల్లో రుణాల మంజూరు కొంత మెరుగ్గా ఉన్నాయి కానీ, ఇంకా మెరుగవ్వాలి.
- నిరుద్యోగుల ఉపాధి కల్పనకు సంబంధించి ముద్ర లోన్స్ కానీ, %మీావీజు% లకు సంబంధించిన రుణాల మంజూరులో బ్యాంకర్లు సహకరించాలి.
- బ్యాంకులో చాలావరకు టార్గెట్లకు మించి పని చేస్తున్నాయి. కానీ ఇలాంటి విషయాల్లో కూడా మెరుగైతే ప్రజలకు కూడా సహకారంగా ఉంటుంది.

**రామాంజనేయులు కామెంట్స్**

- రుణాల మంజూరులో బ్యాంకర్స్ సహకారం అందించి రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులకు సహకరించాలి.
- రుణాల మంజూరు విషయంలో నియోజకవర్గాల వారీగా మేము కూడా రివ్యూ నిర్వహిస్తుంటాం.
- బ్యాంకులతో అనుసంధానం చేసుకుంటూ పేదలకు, ప్రజలకు ఉపయోగపడేలా బాధ్యత తీసుకుంటాం.

**గల్లా మాధవి కామెంట్స్**

- బ్యాంకర్లకు, ప్రజలకు మధ్య ఉన్నటువంటి చిన్న చిన్న గ్యాప్స్ ను పరిష్కరించేందుకు ఈ సమావేశం నిర్వహించాము.
- బ్యాంకర్లకు ప్రభుత్వాలు టార్గెట్లు అందిస్తున్నప్పటికీ ఆయా బ్యాంకర్లు ఆ లక్షణాలను చేరుకోలేకపోతున్నారు.
లి కొన్ని కొన్ని కారణాల వల్ల కౌలు రైతులు తిరిగి లోన్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడినప్పుడు చక్కని పరిష్కారంతో బ్యాంకర్లు సహకరించాలి.

**నసీర్ అహ్మద్ కామెంట్స్**

- ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త సిద్ధం కావాలని చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలను సాధించే దిశగా ప్రయత్నిస్తున్నాము.
- పారిశ్రామికవేత్తలుగా మారాలనుకొనేటువంటి గుంటూరు యువతకు ఉపయోగపడే విధంగా రుణాల మంజూరు విషయంలో బ్యాంకర్లతో సంప్రదించాము.
- ఆసక్తి ఉన్న యువత ఇలాంటి అవకాశాలని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాము.

ఈ రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యేలు బి. రామాంజనేయులు , తెనాలి శ్రావణ్ కుమార్ , మహమ్మద్ నసీర్ అహ్మద్ , తదితర పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్ల బ్యాంకర్లు, అధికారులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కూటమిప్రభుత్వం విశేష కృషిచేస్తోంది : ప్రత్తిపాటి.









**- గత ప్రభుత్వం దేవాలయాలను, దేవుళ్లను కూడా తమస్వార్థ రాజకీయాలకు వాడుకొంది : ప్రత్తిపాటి..**
**- సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 6(లక్ష్యంన్యూస్)**
గత ప్రభుత్వం దేవాలయాలను, దేవుళ్లను కూడా తమ స్వార్థ రాజకీయాలకు వాడుకుందని, రథాలు తగలుబెట్టి, విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పవిత్రమైన తిరుమల క్షేత్రంపై కూడా విషప్రచారానికి పాల్పడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దేవుళ్లను అవమానించి, పవిత్రమైన సున్నితమైన అంశాలతో రాజకీయాలు చేసినందుకే గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారని ప్రత్తిపాటి చెప్పారు.పట్టణంలోని మెయిన్ బజార్ లో గల సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. మండలిలోని సభ్యుల్ని పేరుపేరునా అభినందించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు.

## పట్టణానికి గుండెకాయ

### సీతారామస్వామి దేవస్థానం..

పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించానని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి, రూ.45 లక్షల నిధులు సమకూర్చడం జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సీతారామస్వామి దేవస్థానం చిలకలూరిపేట పట్టణానికి గుండెకాయ వంటిదని, దేవాలయానికి ఉన్న విశిష్టత, ప్రాధాన్యతను అందరూ గుర్తించాలన్నారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు అందించడానికి కూటమిప్రభుత్వం కూడా సిద్ధంగానే ఉందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రధాన దేవాలయాల్లో ఇప్పటికే నిత్యాన్నదాన సేవను ప్రభుత్వం ప్రారంభించిందని, నియోజకవర్గంలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ సీ.జీ.ఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పురుషోత్తమ పట్నంలోని వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి రూ. 1.30కోట్లు, తుర్లపాడులోని దేవాలయానికి రూ.కోటివరకు నిధులు తీసుకొచ్చానని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వ అధీనంలో లేని దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. భక్తుల మనోభావాలు గౌరవించి, వారి ఆలోచనలకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నకూటమిప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తిరుమల క్షేత్రాన్ని కూటమిప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. కమిటీ చైర్మన్ గా గ్రంధి భాస్కర్, సభ్యులు యల్లంపల్లి శ్రీరాములు, అర్వపల్లి వీరాంజనేయులు, జరపాల మోతి భాయి, శనగవరపు గోపీనాథ్ శాస్త్రి, గుళ్ళ నాగలక్ష్మి, కోదూరి శ్రీనివాసరావు, దీవి మాధవ రామాచార్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, కార్యదర్శి మద్దుమలా రవి, బీజేపీ నాయకులు గట్టా హేమ, మల్లెల శివనాగేశ్వరరావు, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, అమరా రమాదేవి, గుర్రం సాంబశివరావు, శ్రీనివాసా గుప్తా, చేవూరి కృష్ణమూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం...

**యద్లపాడు సెప్టెంబర్ 6 (లక్ష్యం న్యూస్):**
గ్రామం లోని టిటిడి కళ్యాణమండపం నందు తెలుగు దేశం పార్టీఆధ్వర్యం లో శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యం తో మెగా వైద్య శిబిరం నిర్వహించ బడుచున్నదని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోపూరి రామారావు తెలిపారు ఈ శిబిరం లో బీపీ,షుగర్,గుండె, మరియు మూత్రపిండాలుకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని అన్నారు. కావున అందరూఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరవుతారని అన్నారు.కావున యద్లపాడు గ్రామములోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ నేత మాజీ హెూంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు .



ఈ సందర్బంగా చంద్రబాబు వసంత నాగేశ్వరరావు తో అప్యాయంగా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు లో పార్టీ అధినేత స్వర్గీయ యన్టీఆర్ తో కలిసి పని చేసిన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని కోరగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వసంత తో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు చంద్రబాబు ని కలిశారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన

## శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు





**చిలకలూరిపేట సెప్టెంబర్ 6 (లక్ష్యంన్యూస్)**
పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వాడకం నిరోధానికి,పట్టణం నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకుగాను పారిశుధ్య కార్మికుల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేకదృష్టి సారించాలనిశానిటరీఇనస్పెక్టర్ లనుమున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశించారు.శనివారం ఉదయం 1వ డివిజన్ పరిధిలోనీ వి.డి.ఎస్. పాయింట్, ఆయిల్ మిల్ బజారు, బోసు రోడ్డు మెయిన్ రోడ్డు.చిల్లర కోట్ల బజార్. పద్మ శాలి పేట,ఎన్.అర్. టి.సెంటర్.పరిసరాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను 1వడివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు పరిశీలించారు. ముందుగాప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారన్న సమాచారంతో వివిధ హెూటల్స్ టిఫిన్ బండ్లు వద్ద సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రి లతో కలిసి తనిఖీలు నిర్వహించారు తనిఖీల్లో పలు టిఫిన్ బండ్ల వద్ద ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని అపరాధ రుసుము విధించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసి ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న వ్యాపారస్తుల విషయంలో మరో మారు ప్రత్యేక డ్రైవ్ చేపట్టవలసినఅవసక్యత ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు పారిశుధ్య పనులలో ఎటువంటి అలసత్వం, లోపాలు లేకుండా నిత్యం విధులు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాల పై మెప్మా సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించిన :మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రష్ణ

### – ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట సెప్టెంబర్ 6(లక్ష్యంన్యూస్):**
పురపాలక సంఘం పరిధిలోని మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రష్ణ వివిధ ప్రభుత్వ పథకాల గురించి అవగహన మరియు మెప్మా సిబ్బంది, అర్ పి.ల పనితీరు పై సమీక్ష సమావేశం నిర్వహించరు.మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని టిడ్కో మరియు ఎస్.హెచ్.జి. మహిళలకు స్వయం ఉపాధి యూనిట్స్ నందు లోన్స్ మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రష్ణ మాట్లాడుతూ 3 కిలో వాట్స్ కలిగిన ఇంటి లబ్ధిదారులు అందరు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం క్రింద ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీని పొంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే లైవ్లీహుడ్ క్రింద 217 వ్యాపార యూనిట్స్ టార్గెట్ ఇవ్వటం జరిగిందని, కావున ఆసక్తి గలిగిన మహిళలందరూ మెప్మా అర్.పి. లు లేదా మెప్మా సిబ్బంది ద్వారా లోన్ కు దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలియజేసారు.. వివిధ పథకాలపై అర్. పి లకు ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రష్ణ అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎమ్.ఎమ్.అరిఫా సుల్తానా, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ మల్లి ఖార్జున రావు, శ్రీనివాసరావు,మరియు అర్. పి లు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం..

## నిరంతర అభివృద్ధే కూటమిప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 6(లక్ష్యంన్యూస్)**
5 కోట్ల ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్య బీమా నిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయి. మంచి ఆలోచనతో అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం.. అంతిమంగా రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని కూటమిప్రభుత్వం తెలియచేసింది. తన రాష్ట్ర ప్రజలఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మంచి నిర్ణయం వెలువరించిన ఏకైక నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. అనారోగ్యసమస్యలు.. అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాశ్వత ముగింపు పలికారనే చెప్పాలి. రాష్ట్రంలోని 1.63కోట్ల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా అందించాలన్న ప్రభుత్వ ఆలోచన గొప్ప స్ఫూర్తిదాయకం .. సదా ప్రశంసనీయం. రూ.2.5 లక్షల వరకు నగద రహిత ఉచిత వైద్యసేవలతో పేద, మధ్యతరగతి వర్గాలు ఎనలేని లబ్ధి పొందుతాయి, ఆరోగ్య సమస్యలకు వెచ్చించే డబ్బును ఆదాచేసుకోవడం ద్వారా, తమ కుటుంబాల బాగుకు అవసరమైన ఇతరత్రా ప్రయోజనాలు పొందుతాయి. ప్రభుత్వ నిర్ణయంతో మొత్తం 2,493 ఆసుపత్రులు, 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో 3,257 వ్యాధులకు నాణ్యమైన వైద్యచికిత్సలు లభిస్తాయి. దానివల్ల అనారోగ్యసమస్యలతో బాధపడుతూ, ఎలా తమను, తమవాళ్లను రక్షించుకోవాలన్న ఆలోచనతో కుంగిపోతున్న లక్షల కుటుంబాలకు ఇకపై ఎలాంటి బెంగ, దిగులు ఉండదు. మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీనేతలు ఉచిత ఆరోగ్య బీమాతో తమ జబ్బులు నయం చేసుకోవచ్చు.5 కోట్ల ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ముఖ్యమంత్రి ప్రకటించిన తాజానిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ ప్రభుత్వ ఉచిత ఆరోగ్యబీమా అమలుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, తమ రాష్ట్రాల్లోనూ అమలుచేయాలన్న ఆలోచనలో అనేక రాష్ట్రాలున్నాయి. మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ, నిత్యం ప్రజాప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీనేతలు కూడా ఉచిత వైద్యసేవలతో తమ రుగ్మతలు నయం చేసుకోవచ్చు. ప్రభుత్వ పథకాల్లోని చిరు లోపాలను భూతద్దంలో చూపే వైసీపీ అనుకూల మీడియా ఉచిత ఆరోగ్య బీమా పథకం విశిష్టతను, దాని వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను గుర్తించకపోవడం సిగ్గుచేటు అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 7-9-2025

# విద్యార్థులతో మమతానుబంధం ఉండాలి

## - విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

## - విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం






విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనని వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఆయన ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శనీయమన్నారు. కొంత మంది విద్యార్థులు చదువులో వెనుకబడినా సరే ఎందరో ప్రపంచవిజేతలుగా నిలిచారని, మేధావులుగా విలసిల్లారని, ఎవరూ చిన్నారులపై చదువు విషయంలో ఒత్తిడి చేయరాదని సూచించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ వర్తమాన సమస్యలను అధిగమించటమే కాకుండా, భవిష్యత్ తరానికి పునాది వేసే భాగ్యం ఉపాధ్యాయులుగా మనకు మాత్రమే కలిగిందన్నారు. ఇది మనమంతా ఎంతో గర్వించాల్సిన విషయమన్నారు. ఉపాధ్యాయుడుగా ఎంత శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా బోధన చేస్తున్నామన్నది కాకుండా, ఎంత లోతుగా మన పరిజ్ఞానాన్ని రాబోయే తరంతో పంచుకుంటున్నామో ఆలోచించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచటము మాత్రమే విద్య కాదు. కానీ, దాని ప్రధాన లక్షణం, వ్యక్తిని సృజనాత్మక విమర్శకుడిగా తయారుచేయటం. అంటే నేను, నాది, నా విజయం అనే భావనలు వదిలివేసి నా అనే అహం పోయినప్పుడు విశ్వజనీనమైన సృజనాత్మకత ప్రభవిస్తుందన్నారు. ఇలాంటి ఒక మహోన్నతమైన స్థితికి రాబోయే తరాలను తీసుకుని వెళ్లటం ఉపాధ్యాయులుగా మనందరి కర్తవ్యమన్నారు. ఒక ఉపాధ్యాయుని అత్యంత గొప్ప పని %-% కరుణగల, సహనంతో కూడిన మానవుణ్ని తయారు చేయడం. అటువంటి మానవుడు తన విజయాలను ప్రదర్శించడమే కాకుండా, అంతరంగ జ్ఞానాన్ని విలువైనదిగా భావించాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం మన అందరికీ మన ఉన్నతమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. ఎందుకంటే మనమే రాబోయే తరాన్ని సక్రమంగా విద్యావంతులను చేసే వాతావరణాన్ని సృష్టిస్తాము. అదేవిధంగా విద్యావంతుడైన వ్యక్తి ఎక్కడైనా గౌరవింపబడతాడు. విద్యే నిజమైన మిత్రుడు, సౌందర్యం, యౌవనం, సంపదని తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందిగామలో వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ప్రారంభం.






**నందిగామ, సెప్టెంబర్ 6, 2025:** నందిగామ పట్టణంలోని రైతుపేటలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో శుక్రవారం నాడు వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "నగలు ఆడపడుచులకు అలంకారం మాత్రమే కాదు, అవి సంస్కృతి, సాంప్రదాయం, మరియు సౌందర్యానికి ప్రతీక. వేగ జువెలరీ ఈ ఎగ్జిబిషన్ ద్వారా స్త్రీలకు విభిన్న డిజైన్లలో నగలను అందించడం శ్లాఘనీయం," అని పేర్కొన్నారు.

# బొబ్బా గోవర్ధన్ ను ఘనంగా సత్కరించిన ఎన్ యూ జే నేతలు.




అవనిగడ్డ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ గారిని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ నేతలు ఘనంగా సత్కరించారు. విజయవాడలోని హొటళ్ళ ఐలాపురం హొటల్ శ్రీరామా ఫంక్షన్ హాల్ లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో యూనియన్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ శర్మ, నారాయణ్ తివారీల చేతుల మీదుగా బొబ్బా గోవర్ధన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమాజంలో జర్నలిస్టులు పోషిస్తున్న ముఖ్య పాత్రపై బొబ్బా గోవర్ధన్ ప్రసంగించారు.

# ముత్తవరపు సుబ్బారావు పార్థివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్..

**యద్లపాడు సెప్టెంబర్ 6 (లక్ష్యం న్యూస్):** గ్రామపంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ ముత్తవరపు సుబ్బారావు స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారి వెంట కల్లూరి బుల్లియ్య,కల్లూరి బుజ్జి, కల్లూరి శ్రీనివాసరావు, కల్లూరి హరిబాబు, గోనుగుంట్ల శ్రీధర్, గోనుగుంట్ల శ్రీను, అత్తోట రామారావు, దొప్పలపూడి రాజేష్, జరుగుల అంజేశ్వరరావు, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకయ్య, పారా హరిబాబు, జరుగుల శంకర్ తదితరులు ఉన్నారు.





# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి

ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందచేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్యసేవల కోసం తగినంత ఆర్థిక సహాయం అందించాలని పలువురు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేశారు. వారి వినతులు పరిశీలించిన ప్రభుత్వం తాజాగా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులు మంజూరుచేసింది. 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24.76లక్షల విలువైన చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.





# దివిసీమ ప్రగతిలో మండలి వెంకట కృష్ణారావు పాత్ర చిరస్మరణీయం









## - ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ

## - కృష్ణారావుకు కూటమి మహిళా నేతల నివాళి

**అవనిగడ్డ లక్ష్యం న్యూస్**

దివిసీమ సమగ్ర ప్రగతిలో మండలి వెంకట కృష్ణారావు పాత్ర చిరస్మరణీయమని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. శనివారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ ఎంపీ కృష్ణారావు శత జయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ కూటమి పార్టీల మహిళా నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# కూటమి ప్రభుత్వంలో తాగునీటికి పెద్దపీట..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల / రెంటచింతల : సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్)**

కూటమి ప్రభుత్వం హయాంలో తాగునీటికి పెద్దపీఠ వేస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జెట్టిపాలెం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ 1,200 కోట్ల నిధులతో నిర్మించనున్న జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ లో భాగంగా మారుమూల గ్రామాలకు సైతం తాగునీటిని అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలు, తండాలలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్స్, పైపులైన్ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి అన్నీ పనులను పూర్తి చేసి, శుద్ధ జలాలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బిచ్చగాళ్ళ వేషధారణ లో వచ్చు దొంగ స్వాములను నమ్మవద్దు..!




బిచ్చగాళ్ళ వేషధారణలో భిక్షాటనకు వచ్చు దొంగ స్వాములను ప్రజలు నమ్మవద్దని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు.కోడూరు మండలంలో స్వాముల వేషధారణలో కొందరు భిక్షాటనకు వచ్చి మీ పరిస్థితి బాగోలేదని అమ్మవారికి పూజ చేస్తే నీకు పట్టిన దుష్ట శక్తులు వదులుతాయని ప్రజలను నమ్మించి వారి దగ్గర నగదు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.మూఢనమ్మకాలతో దొంగ స్వాములను నమ్మి ప్రజలు మోసపోరాదని, అనుమానిత వ్యక్తులు సంచార సమాచారాన్ని వెంటనే పోలీస్ వారికి తెలపాలని కోరారు.

# కిడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రి గారికి ఘన సన్మానం

**మాచర్ల సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్)**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏ పి పి యు ఎస్ ఎం వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణం లోని ఆక్స్ఫర్డ్ స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణంలోని కెసిపి యాజమాన్యం వారి కిడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ శాస్త్రి, కి ఘనంగా సత్కరించారు. వీరు గత 30 సంవత్సరాల నుండి గణిత శాస్త్రాన్ని బోధిస్తూ ఎంతోమంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేర్చారని వీరి ప్రతిభ అనన్య సామాన్యమని ఏ పి పి యు ఎస్ ఎం అధ్యక్షులు వెంకటరమణ మిక్కిలి ప్రశంసించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, విచ్చేసి తన అనుభవాలను తెలియజేసి, ప్రస్తుత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తూ తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల వేడుకలను ఘనంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ మెంబర్స్



నందిగామ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాలంపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి రైతు పేట రామకృష్ణ ప్లాజా ఫంక్షన్ హాల్ నందు ఉత్తమ ఉపాధ్యాయులను పుష్ప గుచ్చం ఇచ్చి చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ VVPS ఆంజనేయులు ఎంఈఓ, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ లైన్స్ క్లబ్ మెంబర్స్ చెరుకుమల్లి శ్రీనివాసరావు, యరంరెడ్డి గాంధీ, మండవపు సీతారామయ్య, వెంకట శ్రీనివాసరావు, రాయల నరసింహారావు, డాక్టర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.....

## నేడు చంద్ర గ్రహణం సందర్భముగా

# వైకుంఠపురం ఆలయం మూసివేత

**తెనాలి సెప్టెంబర్06(లక్ష్యం న్యూస్)**

పట్టణములోని వైకుంఠపురం లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఆదివారము చంద్రగ్రహణము సందర్భముగా మధ్యాహ్నం 12గంటల30నిమిషాలకు శ్రీ స్వామి అమ్మవారలకు మహానివేదన, తదుపరి అవసర నివేదన సమర్పించిన అనంతరము ఆలయము తీర్మానము చేయుట జరుగుతుందని, సోమవారము ఉదయం దేవాలయమును సంప్రోక్షణలు జరిపిన అనంతరం ఉదయం10గంటల నుండి భక్తులకు శ్రీ స్వామి అమ్మవారల దర్శనము, పూజలు యధావిదిగా జరుగనని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి. అనుపమ శనివారం తెలిపారు.

# రూ.లక్ష పలికిన మత్యకారుల యువసేన గణేష్ లడ్డు



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 06 పల్నాడు జిల్లా (లక్ష్యం న్యూస్ )**

స్థానిక డౌన్ మార్కెట్ లోని మత్యకారుల యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు ను భక్తుడు ఓసుపల్లి అంజి లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. శుక్రవారం గణేష్ విగ్రహం వద్ద కమిటీ ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు.యలక కాయను సొరడా అశోక్ రూ.57,000 లకు,200 రూపాయల నోట్ల దండను యజ్ఞల తాతీలు 45,000 లకు,100 నోట్ల దండను యజ్ఞల రంగ 30,000,50 దండను మైలపల్లి అప్పారావు 33,000 లకు,10 నోట్ల దండను బంగారు చిట్టి 23,000,కలశాన్ని చెల్లూరి రాజు 36,000,స్వామి వారి హుండీని మైలపల్లి నారాయణ 30,000 లకు దక్కించుకున్నారు.వినాయక విగ్రహం వద్ద వేలం పాట ద్వారా కమిటీకి 3,54,000 రూపాయల ఆదాయం సమకూరింది.అలాగే డౌన్ మార్కెట్ లోని ఆంజనేయ స్వామి గుడి భజరంగదళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు ను మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు 35,000 రూపాయలకు దక్కించుకున్నారు.అనంతరం కమిటీ సభ్యులు ఆయా విగ్రహాలను గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపి సాగర్ కుడి కాలువ లో నిమజ్జనం చేశారు.

## మాచర్ల నెహ్రూనగర్ లో ఘనంగా జరిగిన 25 సంవత్సరం

## వినాయకుని విగ్రహం ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన యెనుముల కేశవరెడ్డి. నర్రా గురువారెడ్డి.





**మాచర్ల : సెప్టెంబర్ 06 (లక్ష్యం న్యూస్)**

పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ లో మెయిన్ రోడ్డు నందు 25 వ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం నిమజ్జనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని నెహ్రూ నగర్ పురవీధుల్లో ఢీజే పాటలతో, యువకుల నృత్యాలతో ఊరేగిస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నర్రా గురువారెడ్డి, మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, గట్ల కోటిరెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు,గొబ్బూరీ కొండలు, ఆదినారాయణ, తోటకూర దుర్గ, జగడాల శ్రీనివాసరావు,ఎన్. శంకరు, ముఠామేస్త్రి, బోట్ల రవి కుమార్, కేశబోయిన శ్రీకాంత్, సురేష్, బొమ్మిశెట్టి రాంబాబు, బొమ్మిశెట్టి ప్రసాదు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దాదాసాహెబ్, శ్రీనివాసరావు (హెయిర్ స్టైలిస్ట్) మరియు కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మధురవాడ జోన్లో డెంగ్యూ మలేరియా పై

## అవగాహన కార్యక్రమం



**విశాఖపట్నం మధురవాడ లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 6**

జీవీఎంసీ 5, వార్డు బోయపాలెం బ్లాక్ లు, రాజీవ్ గృహకల్ప జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జోన్ 2 మలేరియా ఇన్స్పెక్టర్ మం%ఇ%గరాజు ఆధ్వర్యంలో డెంగు, మలేరియా, చికెన్ గునియా వ్యాధులపై మరియు తడి చెత్త ,పొడి చెత్త పై ప్రజలకు వై కే రాజు కళాబృందం అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. మంచినీరు లోపల వచ్చే దోమలపై ప్రజలకు పాటలు ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటైజర్ ఇన్స్పెక్టర్ కాకర్ల శీను, వార్డు మలేరియా సూపర్వైజర్ దీవెనమ్మ,వార్డు శానిటేషన్ సెక్రెటరీ లు , మలేరియా ఏ ఎల్ ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణపతి నిమజ్జనం



**తెనాలి సెప్టెంబర్06(లక్ష్యం న్యూస్)**

స్థానిక మారీస్ పేట లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా చవితి నుంచి శనివారం వరకు విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది. శనివారం11రోజు స్వామివారిని పురవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమర్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఫణి శర్మ. ఆలయ కమిటీ గ్రంధి సేతు మాధవరం. పొన్నూరు శశిధర్ రావు. వరద వెంకట శేషగిరిరావు. అంకమ్మ రాజు. తాడిపత్రి హరి. సహాయ అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు.

## లడ్డు ను కైవసం చేసుకున్న మద్దూరు పటేల్ బాలయ్య




**జిన్నారం సెప్టెంబర్ 0 6 (లక్ష్యం ప్రతినిధి)**

జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ చెట్లపొతారంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు ఆధ్వర్యంలో శుక్రవారం శోభాయాత్ర పురస్కరించుకొని అంగరంగ వైభవంగా గ్రామస్తులతో అంగరంగల్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణనాయకుడి లడ్డు 1,65 వేల రూపాయలు కు కైవసం చేసుకున్న మద్దూర్ పటేల్ బాలయ్య వారు మాట్లాడుతూ నాకు గణపతి లడ్డు ఆయన ప్రసాదించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అలాగే ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు అభినందనీయులు అన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు ఆనంద భక్త పరవశంలో మునిగి పులకరించారు

## మత్స్యకారుల మధ్య చిచ్చు రేపిన డిఎఫ్ఓ జాలరుల మధ్య గొడవలు సృష్టిస్తున్న వైనం

### సాగర్ జాలరులు చేపల వేట చేయద్దంటూ హుకుం



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్ )**

జిల్లా మత్యశాఖ అభివృద్ధి అధికారి సంజీవ రావుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వైసిపి ప్రభుత్వం లో జిల్లా మత్స్యశాఖ అధికారిగా వైసిపి నేతల కనుసన్నల్లో కీలకం గా వ్యవహరించిన సంజీవ రావు కూటమి ప్రభుత్వం లోనూ చక్రం తిప్పుతున్నారు.రెంటచింతల మండలం సత్రశాల వద్ద కృష్ణా జలాశయం లో సుదీర్ఘ కాలంగా చేపల వేట చేస్తున్న మత్యకారుల మధ్య ఇటీవల వివాదాలు చోటు చేసుకున్నాయి.చేపలు పట్టుకునే విషయంలో తెలంగాణ ప్రాంతం లో ఉండే జాలరులు ఆంధ్ర జాలరులపై దాడులు చేసి గాయపరిచారు.దీనితో ఆంధ్ర ప్రాంత మత్యకారులు రెంటచింతల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.సంఘటన జరిగి ఐదు రోజులు గడిచినా పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోలేదు. ఇంత జరిగినా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఎటువంటి చర్యలు తీసుకోగపోగా ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మత్యకారుల అభివృద్ధి పై దృష్టి పెట్టాల్సిన అధికారి వర్గాలను ప్రోత్సహిస్తూ మత్యకారుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారన్న చర్చ వినిపిస్తోంది.గత 50 ఏళ్లుగా సత్రశాలలోని కృష్ణా నది లో చేపల వేట చేస్తున్న నాగార్జున సాగర్ ప్రాంత మత్యకారులను మీరు చేపల వేట చేయడానికి వీలు లేదంటూ హుకుం జారీ చేశాడు. కృష్ణా జలాశయం లేని హద్దులను సృష్టిస్తూ గందరగోళానికి తెర తీశాడు.సాగర్ నుంచి శ్రీశైలం వరకు చేపల వేట సాగించే మత్యకారులకు లేని ఆంక్షలను సత్రశాల లోనే సృష్టిస్తున్నారని బాధిత మత్యకారులు వాపోతున్నారు.సత్రశాలలోని చేపల వేట సాగించే మత్యకారులు నాగార్జున సాగర్ పరిధిలో లైసెన్స్ పొందాల్సి ఉంటుంది.నాగార్జున సాగర్,సత్రశాల పరిధిలో మత్యకారులు దాచేపల్లి పరిధిలోని తంగెడ వరకు చేపల వేట చేయవచ్చు.వైసీపీ ప్రభుత్వ హయాంలో రెంటచింతలకు చెందిన ఓ వైసిపి నేత సత్రశాల లోని మత్యకారుల మధ్య వివాదం సృష్టించాడు.సాగర్ కు చెందిన టీడీపీ సానుభూతి మత్యకారులను చేపల వేట చేయరాదని అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేసాడు.దీనితో మత్యకారులు భయాందోళనకు గురై చేపల వేటకు వెళ్ళలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పార్టీలతో సంభందం లేకుండా మత్స్యకారురులంతా కలిసి చేపల వేట సాగించారు.ఇటీవల వైసిపి కి చెందిన కొందరు మత్యకారులు తెలంగాణ ప్రాంత జాలరులతో మమేకమై సాగర్ ప్రాంతంలో ఉండే మత్యకారులు సత్రశాలలో చేపల వేట చేయరాదంటూ వారిపై దాడులకు దిగారు.బాధిత మత్యకారులు ఎరిపల్లి వెంకటేశ్వర్లు,తాతీలు,గంగరాజు,హరి లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.తాము 50 సంవత్సరాలుగా సత్రశాల లో చేపల వేట చేస్తున్నామని వైసిపి ప్రభుత్వం లో తమను అడ్డుకున్నారని మళ్ళీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు.

# రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు...
- రైతన్నకు బాసటగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.....
- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

**కడప (బ్రహ్మంగారిమఠం)**

కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా కార్యాలయంలో, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సమ్మటూరు ప్రసాద్ రెడ్డి రైతు విభాగం నగర అధ్యక్షులు రూప అశోక రెడ్డిలు పాల్గొన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా గారు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూపుతోంది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్క వ్యవసాయ పథకం కూడా అమలు కాలేదు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది."ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఎరువుల కొరత, ప్రభుత్వ నిబంధనలు, వ్యవసాయ పథకాల్లో ఆలస్యం వంటి అంశాలపై నేతలు తీవ్ర విమర్శలు చేశారు.రైతులకు అండగా: నిరసన ర్యాలీ సెప్టెంబర్ 9వతేదీ 2025 ఉదయం 9:30 గంటలకు వైఎస్ఆర్ జిల్లా కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకుర్యాలీ గా వెళ్లి రైతుల సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.9వ తేదీ జరిగే కార్యక్రమంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం చెందిన మహిళకు 5000 రూపాయలు

## ఆర్థిక సహాయం అందించిన సీఐ విజయలక్ష్మి

**బ్రహ్మంగారిమఠం లక్ష్యం న్యూస్**

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మద్దిరెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన యాదవ కులానికి చెందిన లక్ష్మీదేవి, వయస్సు 50సం//లు,. ఈమెకు కాలికి చిన్న దెబ్బతగిలి, బొబ్బలు వచ్చి, షుగర్ వల్ల , ఆ గాయానికి పురుగులు పడటం వలన , కాలు బాగా చెడిపోయింది. అందువల్ల డాక్టర్ కాలు క్రింది భాగాన్ని తొలగించారు. ఈమెకు తల్లిదండ్రులు, భర్త ఒ పిల్లలు ఎవ్వరూ లేరు. అందువల్ల ఆర్థిక ఇబ్బందుల వల్ల మందులకు మరియు పూట గడవడానికి కష్టంగా ఉండడంతో గ్రామస్తులు ఫోన్ ద్వారా సిఐ జయలక్ష్మి కి సమాచారం ఇవ్వడంతో సిఐ విజయలక్ష్మి మానవ దృక్పథంతో మానవసేవే మాధవ సేవ గా భావించి రు.4000/నగదు, ఒక వెయ్యి రూపాయలు వంటసరుకులు వారి తండ్రి లెక్కల సిద్ధారెడ్డి చేతుల మీదుగా లక్ష్మీదేవి ఇంటిదగ్గర అందించడం జరిగినది. నిజంగా అవసరం ఉండి, ఎవరైనా సాయం చేస్తారా... అని ఎదురుచూస్తున్న వారికి నాకు చేతనైనంత సహాయం చేస్తాను అని ఆమె తెలిపారు

# ఎర్రవెల్లిలో కేసీఆర్ చర్చలు

## హాజరైన పార్టీ ప్రతినిధులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**

భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం ఉదయం పార్టీ కీలక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో కాళేశ్వరం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది. సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా కాళేశ్వరం పై జరుగుతున్న కుట్రగా రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నాయకులకు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించారు. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. కానీ బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాలతో సమస్యలను ఎదుర్కోటోంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యత రాకుండా ఉండాలంటే.. కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని.. ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలన్న అభిప్రాయం వినిపించింది. ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

**హంపి టూర్ పై చర్చోపచర్చలు**

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఆ తర్వాత ఆమె పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా కొత్త మలుపులు తిరుగుతోంది. కవిత మద్దతుదారులుగా భావిస్తున్న 'కవితక్క అప్‌డేట్స్' అనే 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా నుంచి వస్తున్న వరుస పోస్టులు పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాజాగా ఆ ఖాతా నుంచి చేసిన ఓ పోస్ట్ బీఆర్ఎస్‌లో పెను దుమారం రేపుతోంది.బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కేటీఆర్‌కు వ్యతిరేకంగా కొందరు సీనియర్ నేతలు కుట్ర పన్నారని ఈ పోస్టులో సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేత పార్టీ ఇస్తున్నారనే నెపంతో కొందరు ఎమ్మెల్యేలను హంపికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అక్కడ వారు పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని ఆ పోస్టులో వెల్లడించారు.'’కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు కాబట్టి కేటీఆర్‌ను సీఎం చేస్తే మేం ఒప్పుకోం. ఈ పార్టీకి ఓనర్లం మేమే" అంటూ ఆ సమావేశంలో నేతలు వ్యాఖ్యానించినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా, పార్టీకి, కేసీఆర్‌కు వ్యతిరేకంగా వారు పాటలు కూడా పాడారని ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. నేరుగా ఎవరి పేర్లనూ ప్రస్తావించకుండా 'హంపిలో కమలాన్ని మొలకెత్తించాలని అనుకున్న కారు ఓనర్లు' అనే క్యాప్షన్ తో ఈ ఆరోపణలు చేశారు.ఇటీవల కవిత తన రాజీనామా సందర్భంగా ఎమ్మెల్యేల హంపీ టూర్ గురించి ప్రస్తావిస్తూ హరీశ్‌రావుపై పరోక్షంగా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వరుస లీకుల వెనుక ఎవరున్నారు, ఈ ఆరోపణల్లో నిజానిజాలెంత అనే దానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

## బైపాస్ రోడ్డునువ్యతిరేకిస్తూ 26 మంది

## రైతులు హైకోర్టులో న్యాయపోరాటం

## కేసు నెంబర్ 10942.

**బ్రహ్మంగారిమఠం లక్ష్యం న్యూస్**

మైదుకూరు టు తాటిచెర్ల 167టుబీ రోడ్డు వెడల్పులో భాగంగా వనిపెంట గ్రామంలో వెళ్లే ప్రధాన రోడ్డుకాదని కేవలం 100 మీటర్ల దూరంలో రైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టి బైపాస్ రోడ్డు పేరుతో నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ26 మంది వనిపెంట గ్రామ రైతులు రాష్ట్ర హైకోర్టులో న్యాయపోరాటం చేస్తూ ఏప్రిల్ నెల25వ తేదీ 2025 సంవత్సరం రైతులు వేసిన కేసురిజిస్ట్రేషన్ జరిగింది. కేస్ నెంబర్ 10942గా జరిగినదని కడప జిల్లా బార్అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది బొగ్గుల గుర్రప్ప నాయుడు, రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ ఈరోజు రైతులతో కలిసి కడుపలో మీడియాకు ఈరోజు తెలియజేయడం జరిగింది. పై ఇ రువూరు మాట్లాడుతూ మొదట గ్రామంలో సర్వే చేసి మార్కు వేసిన నేషనల్ హైవే అధికారులు గ్రామంలో ఎవరు అబ్జెక్షన్ లేకపోయినా ప్రధాన రోడ్డుకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బైపాస్ పేరుతోరైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టే నిర్ణయాన్ని తీసుకున్న నేషనల్ హైవే ,రెవెన్యూ అధికారులపై న్యాయపోరాటం చేస్తామని న్యాయస్థానాన్ని కాదని బలవంతంగారైతుల పొలాల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా రైతు సేవా సమితి, గ్రామ ప్రజలు, న్యాయవాదులు కలసి ఎదురొడ్డి నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరుమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వనిపెంట గ్రామ రైతు కటారి వీరన్న, రైతులు కామిశెట్టి శివ. భూమిరెడ్డి శ్రీనివాసులు, రైతు సేవ సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడుకాన గూడూరు.రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఫుల్ సెక్యూరిటీతో

## తాడిపత్రిలోకి పెద్దారెడ్డి ఎంట్రీ

**అనంతపురం సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎట్టకేలకు తాడిపత్రిలో అడుగు పెట్టారు. కొంత కాలంగా ఆయన తాడిపత్రిలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నా.. జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గం దాడులు చేస్తుందన్న కారణంగా పోలీసులు ఎప్పటికప్పుడు ఆపుతూ వస్తున్నారు. శాంతిభద్రతల సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఓ సారి హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ ఆయన అడుగుపెట్టలేకపోయారు. తర్వాత హైకోర్టు కూడా అనుమతి నిరాకరించింది. దాంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకున్నారు. భద్రత ఖర్చు తానే పెట్టుకుంటానని సుప్రీంకోర్టుకు భరోసా ఇచ్చారు. దాంతో మూడు వందల మంది పోలీసుల భద్రతకు ఆయన ఖర్చులు చెల్లించి.. తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. తాడిపత్రి రాజకీయ చరిత్రలో వైసీపీ, తెలుగుదేశం పార్టీ మధ్య తీవ్ర ఘర్షణలు సర్వసాధారణంగా మారాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గంతో పెద్దారెడ్డి వర్గం మధ్య హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో శాంతిభద్రతల సమస్యలు రేగే అవకాశం ఉందని భావించిన పోలీసులు, పెద్దారెడ్డి తాడిపత్రి ప్రవేశాన్ని అనేకసార్లు అడ్డుకున్నారు. జేసీ వర్గం నుంచి దాడులు జరిగే ప్రమాదం ఉందన్న కారణంతో పోలీసులు అనుమతి నిరాకరించారు.పోలీసులు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. మొదట సింగిల్ బెంచ్ అనుమతి ఇచ్చినప్పటికీ, డివిజన్ బెంచ్ ఆ ఉత్తర్వులను నిలిపివేసింది. దీంతో పెద్దారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులను నిలిపివేసి, తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. అయితే, భద్రతా ఏర్పాట్ల ఖర్చులను పెద్దారెడ్డి స్వయంగా భరించాలని కోర్టు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి పెద్దారెడ్డి కోర్టుకు భరోసా ఇచ్చారు.సుప్రీం కోర్టు ఆదేశాల అనంతరం, అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పెద్దారెడ్డికి లేఖ రాసి, తాడిపత్రి ప్రవేశ తేదీని ఖరారు చేయాలని కోరారు. సెప్టెంబర్ 6న పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ముందుగా తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 300 మంది పోలీసుల భద్రత మధ్య పట్టణంలోకి ప్రవేశించారు. ఈ భద్రతా ఏర్పాట్ల ఖర్చులను పెద్దారెడ్డి స్వయంగా భరించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ నిఘా, బారికేడ్లతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బృందాలు మోహరించబడ్డాయి. పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్న సమయంలో జూఖీఅఖ కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. "పంతం నెగ్గించుకున్నారు" అని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారువర్గం నుంచి ప్రతిఘటన రావచ్చని అంచనాలు ఉన్నాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి ..పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానిచ్చే "అవకాశమే లేదు" అని ముందుగా ప్రకటించినప్పటికీ, సుప్రీం కోర్టు తీర్పు జూఖీఅఖకు అనుకూలంగా మారింది. అయితే వీలైనంత త్వరగా తాడిపత్రి నుంచి ఆయనను బయటకు పంపేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించిన సమీక్ష సమావేశం

**గుంటూరు సెప్టెంబర్ 6( లక్ష్యం న్యూస్ ):::**
స్థానిక ప్రజా ప్రతినిధి బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్లోని శంకరం మీటింగ్ మినీ హాల్లో శనివారం సాయంత్రం నిర్వహించారు.

**పెమ్మసాని కామెంట్స్**

-చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పనులను ఆయా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ రివ్యూ సమావేశం నిర్వహించాము.
-అందులో గుంటూరు ఛానల్ విస్తరణ పనుల పై సమీక్ష చేసాము.
- భూసేకరణకు సంబంధించి ఇటీవలే పబ్లిక్ నోటిఫికేషన్ ను జారీ చేశాము దానిపై 60 రోజుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తాము
- ప్రజలు, స్థానిక ఎమ్మెల్యే గారు, అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లగలిగితే సమయాన్ని మరింత తగ్గించుకుంటూ పనిచేసే సమయాన్ని పెంచుకోవచ్చు.
- ఛానల్ విస్తరణ అనేది గత టిడిపి హయాంలోనే కాంట్రాక్టర్ కు అప్పగించాము
- ఇప్పుడు కూడా అదే బడ్జెట్లో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించాము.
- అలాగే గుంటూరు ఛానల్, నల్లమండ డ్రైన్ పనులు కూడా ఉన్నాయి. ఈ రెండిటికీ కూడా అంచనాలు వేయించి అవకాశాన్ని బట్టి రాబోయే ఆర్థిక సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్లో మంజూరు చేయించుకునే ప్రయత్నం చేస్తాము.
- భూ సేకరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలను ఎమ్మెల్యే రామాంజనేయులు గారు పరిష్కరించగలమని చెప్పారు.

**రామాంజనేయులు కామెంట్స్**

- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన నాయకుడు మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



- ఆయన నాయకత్వంలో మేము గుంటూరు జిల్లా అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నాము.
- గుంటూరు ఛానల్ విస్తరణ, భూసేకరణ పనులకు సంబంధించి అనేక చర్యలు తీసుకుంటున్నాము.
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని అలాగే ముఖ్యమంత్రి నేతృత్వంలో ఛానల్ విస్తరణ సంబంధించిన పనులు వేగవంతం చేయిస్తున్నాము
- బడ్జెట్ సహకరించకపోయినా నాలుగైదు నియోజకవర్గాలకు సంబంధించిన ఈ అభివృద్ధి పై దృష్టి పెట్టి, పూర్తి చేసే దిశగా ప్రయత్నిస్తాము.

# పేదలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

## -మంథనిలో మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం

**మంథని లక్ష్యం న్యూస్**

పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జీఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జీఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్, నారమల్ల కృష్ణ, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు రావి నారాయణ రెడ్డి

## -నేడు ఆయన వర్ధంతి

తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి సారథ్యం వహించి, నిజాం రాచరికాన్ని తుదముట్టించ దానికి ఉప్పెనలా పైకెగసి, గుండెను కాగడాగా వెలి గించి, రైతాంగ గెరిల్లా సైనికులకు తెలంగాణ వెలుగు దారి చూపించి, విజయఢంకా మ్రోగించి, పల్లెపల్లెల్లో రైతాంగ పోరాటాన్ని పెను తుపాను లా హోరెత్తించిన విప్లవవీరుడు రావి నారాయణ రెడ్డి.రావి నారాయణరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, నిజాం పాలన వ్యతిరేక విమోచనోద్యమకారుడు మరియు రాజకీయ నాయకుడు. జూన్ 4, 1908న భూస్వామ్య కుటుంబంలో నల్గొండ జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో జన్మించారు. ప్రాథమిక విద్య బొల్లేపల్లి, భువనగిరిలలో చదివారు. ఆ తర్వాత హైదరాబాదులోని రెడ్డి హాస్టల్ లో ఉండి హైస్కూలు పూర్తిచేశారు. చాదర్ ఘాట్ హైస్కూలులో ఎస్సెస్సెల్సీ, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు.విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. కాకినాడ వెళ్ళి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గాంధీ సిద్ధాంతాలకు ఆకర్శితుడై స్వగ్రామం బొల్లేపల్లిలో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. 1933లో హైదరాబాదులో ఏర్పాటైన హరిజన్ సేవా సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు. తొలినాళ్ళలో ఆర్యసమాజ్ ప్రభావానికి లోనైననూ చివరకు సోవియట్ రష్యా పురోభివృద్ధికి ఆకర్షితుడై కమ్యూనిష్టుగా మారినారు. 1934లో పోచంపల్లిలో సీతాదేవితో వివాహం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈమె కూడా పాల్గొన్నది.1941లో చిలకూరులో జరిగిన ఆంధ్రమహాసభకు, 1944లో భువనగిరి ఆంధ్రమహాసభకు, 1945లో ఖమ్మంలో జరిగిన సమావేశానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1944లో రావి అధ్యక్షత వహించిన భువనగిరి ఆంధ్రమహాసభలో అతివాద, మితవాద వర్గాల అభిప్రాయ భేదాల కారణంగా రెండుగా చీలిపోయింది. కమ్యూనిష్టు అధీనంలోకి వచ్చిన దానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1946-51 కాలంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో 4 వేల గ్రామాలకు చెందిన లక్షలాది ప్రజలు పాల్గొన్నారు. ఈ పోరాటం ఫలితంగా 10లక్షల ఎకలారల భూమి పేదరైతులకు దక్కింది. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలలో రావి నారాయణరెడ్డి భువనగిరి నుంచి లోకసభకు పోటీచేసి దేశంలోనే అధికంగా (నెహ్రూ కంటె) మెజారిటీ సాధించారు. 1957, 1962లలో భువనగిరి నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1957లో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. రావి నారాయణ రెడ్డి 1967లో స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి విరమణ పొందారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. వందకుపైగా పాఠశాలలు, వసతి గృహాలు నిర్మించారు. భూమి లేని నిరుపేదలకు తన 200 ఎకరాల సొంత భూమిని దానం చేశారు. పార్లమెంటు సభ్యుడిగా




ఉన్నప్పుడు బీబీనగర్ - నడికుడి మార్గం కోసం పోరాడారు. బొల్లేపల్లి పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైల్వేస్టేషన్ కు ఉచితంగా స్థలాన్ని ఇచ్చారు. ఈ స్టేషన్ కు రావినారాయణరెడ్డి రైల్వేస్టేషన్ గా నామకరణం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా అమలులోకి రాలేదు. 1978లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి కళాప్రపూర్ణ బిరుదును అప్పటి గవర్నర్ శారదా ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. 1991 సెప్టెంబరు 7న మరణించారు. మరణానంతరం 1992లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు ప్రకటించింది.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం ప్రజలు సిద్ధమవ్వాలి



**పొన్నూరు, లక్ష్యం న్యూస్**

అమెరికా టారిఫ్ పెంపుపై గుంటూరు జిల్లా వామపక్షాల పిలుపు లో భాగంగా శనివారం పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పొన్నూరు పట్టణ సిపిఐ కార్యదర్శి ఆరేటి రామారావు లు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50%కు పెంచిన నిర్ణయం రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని విమర్శించారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీరప్రాంత రైతులు కష్టాల్లో ఉన్నారని, మిల్లులు, గార్మెంట్ ఫ్యాక్టరీల్లో వేలాది కార్మికులు ఉపాధి ప్రమాదంలో ఉందని, అలాగే వీసా నిబంధనల కఠినతరం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కూడా సంక్షోభంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి ఎదురు చెప్పలేని పరిస్థితి లో మన కేంద్ర ప్రభుత్వం ఉందని, అందువల్లే మనదేశంలో పండించిన ఆక్వా రంగం పత్తి ముత్యాలు వంటి సరుకు రవాణా అమెరికాకు నిలిపివేయటం జరిగిందని అన్నారు. అదే చైనా దేశ దిగుమతులపై టారీపులు విధిస్తానని బెదిరించిన వెంటనే చైనా అధ్యక్షుడు స్పందిస్తూ మీరు ఎంత శాతం టాక్స్ మా దిగుమతులపై వేస్తే మీ దిగుమతులపై కూడా మేము అంతకు రెట్టింపు వేస్తామని బెదిరించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంపు మిన్న కొండిపోయాడన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం ప్రజలు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు షేక్ గౌస్, దేవరకొండ శ్రీనివాసు, నాగరాజు, సాంబయ్య, బాబురావు, బుచ్చిబాబు, సుబ్బయ్య, ముక్కాల రాజు, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి.... సివి .రేణుక



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన శారదానికేతన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయురాలు పి సునీత రజిని, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పి .లక్ష్మీప్రసన్నకుమారి లను గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిని సివి .రేణుక తమ కార్యాలయంలో అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచినందుకు, గత సంవత్సరము 10వ తరగతి ఫలితాల్లో అత్యున్నత స్థానం సంపాదించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు అవార్డు పొందడం బాధ్యతను మరింత పెంచిందని ఈ సందర్భంగా వారు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా ఉషాకుమారి ఉపాధ్యాయుల, సేవా సంస్థల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడం పట్ల వారిని అభినందించారు .ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి. ఖాసిం తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల్లో భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తాం...తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి




**విశాఖ పట్నం,లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 6.**
రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని దేవాలయాల్లో భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. శనివారం నగరంలోని పెదవాల్తేరు లాసన్స్ బే కాలని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ తో కలసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం దేవాలయాల్లో భక్తుల సదుపాయాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. క్రొత్తగా నియమితులైన ధర్మకర్తల మండలి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ క్రొత్తగా ధర్మ కర్తల మండలిలో నియమించ బడిన వారంతా మంచి సేవాభావంతో ఉన్న వారేనని, వారు ఇంకా మరింత సమర్ధ వంతంగా పనిచేసి దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన బైరెడ్డి గోవిందరెడ్డి మాట్లాడుతూ దైవ సేవ చేయడానికి తనకు పార్టీ కల్పించిన మంచి అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని మంచి పేరు తెచ్చుకుంటానని పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా అలజంగి ఈశ్వరరావు, నానాజీ, చిల్లకాట మణి, జగన్నాధ పద్మావతి, దశరథ రామయ్య, గొర్లె సుందరి దేముడు బాబు, జలగడుగుల రాధిక ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైరెడ్డి పోతన రెడ్డి, బొట్ట రమణ, కాళ్ళ శంకర్, పీతల అమరేంద్ర, చిన్నపిల్లి ఆనంద రెడ్డి, చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి, తారక్, గోపి, గొలగాని పోలారావు, తెడ్డు రాజు, కంభాపు శివారెడ్డి, దేవస్థానం ఈఓ ఆదినారాయణ, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వాడ వాడల తాళ్ళ వెంకటేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

## - మానవసేవే మాధవసేవ అనే
## - నినాదంతో ముందుకు సాగుతున్న



ఘనంగా తాళ్ళ వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

శ్రీకృష్ణుని వారసుడు తెలుగుదేశం పార్టీ మెచ్చే నాయకుడు తాళ్ల వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు వాడవాడల ఘనంగా నిర్వహించినట్లు తాడి బోయిన సంపత్, బైరి కళ్యాణ్, జింక నాగరాజు తెలిపారు.శనివారం గుంటూరులో జిల్లాలోని అన్ని ఆశ్రమాలలో వృద్ధుల,మానసిక వికలాంగుల ఆశ్రమాలలో పండ్లు, అల్పాహారాల పంపిణి కార్యక్రమం చేపట్టారు. తదుపరి వారు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి, వ్యాపారాల్లో రాణించి ప్రజాసేవ చేయడానికి అహర్నిశలు కష్టపడుతున్న మంచి నేత తాళ్ళ వెంకటేష్ యాదవ్ అని తెలిపారు. పార్టీ పరంగా అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు ఎవరైనా సరే ఒక పనిని అడిగితే తక్షణమే స్పందించి సంబంధిత నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఆయన జన్మదినాన్ని ఒక గుంటూరులోనే కాకుండా అన్ని నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసం పాటుపడే ఇలాంటి వ్యక్తులకు పార్టీలు గుర్తించి అధికారం అందిస్తే సామాన్యుడి సమస్యలు గడప దాటవని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మేకల కిషోర్, శరత్ స్వర్ణ, వెంకటేశ్వర్లు, యలమంద, తాడికొండ మల్లిక్, రమేష్, అత్తలూరి పవన్ తదితరులు పాల్గొన్నారు

# అర్ధ చాతుర్మాస్య దీక్ష ముగింపు సందర్భంగా శోభాయాత్ర



**తెనాలి సెప్టెంబర్06(లక్ష్యం న్యూస్)**
సాలిగ్రామ మఠం ఆధ్వర్యంలో స్థానిక గంగానమ్మపేటలోని ది. కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో జరుగుతున్న అర్ధ చాతుర్మాస్య దీక్ష ముగింపు సందర్భంగా పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ శ్రీ ప్రజ్ఞా నంద సరస్వతి (బాలస్వామి) పరిరక్షణలో పట్టణంలోని పురవీధులలో మహిళలు కోలాటాలతో, మేళ తాళాలతో, భక్తి గీతాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, కార్యదర్శి రావూరి సుబ్బారావు, సహాయ కార్యదర్శి ముద్దా భక్తుని రమణయ్య, పల్లపోతు మురళీ మనోహర్, వెంకటేశ్వరరావు, గోపు రామకృష్ణ, రాజేశ్వరరావు, లోకనాథ్, సాలి గ్రామ మఠం సభ్యులు, శ్రీ విద్యాపీఠం సభ్యులు, జయలక్ష్మి మిత్ర మండలి సభ్యులు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేశారు. సలహా మండలి అధ్యక్షులు కొత్త సుబ్రహ్మణ్యం, సంస్కృతి విభాగం అధ్యక్షులు గద్దిపాటి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చావలి భక్త బృందంచే కోలాటం, భక్తి గీతాలు, భక్తులను విశేషంగా ఆకర్షించాయి.

# ఇక్కత్ హస్తకళల అభివృద్ధి కి ప్రోత్సాహం

## : హస్తకళా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మీ




**విజయపురిసౌత్: సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
ఇక్కత్ హస్తకళల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని విజయవాడ హస్తకళా సేవ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి అన్నారు.శనివారం విజయపురిసౌత్ లో డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ సహకారంతో అపిట్కో ఆధ్వర్యంలో హస్త కళాకారులకు సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి మాట్లాడుతూ హస్తకళా కారులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవలన్నారు. హస్తకళాకారుల అభివృద్ధి కి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో హస్త కళా సేవా కేంద్రం విజయవాడ పీడీ సుధీర్ కుమార్,రిసోర్స్ పర్సన్ సుహీత,హస్తకళా కారులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు, వీధి దీపాలు

# రెండు సమస్యలను పరిష్కరిస్తాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 6 :**
త్రాగు నీరు , వీధి దీపాలు సమస్యలపై డి ఆర్ సి సమావేశం లో చర్చించడం జరిగిందని త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం డి ఆర్ సి సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, కలెక్టరేట్ లో డి ఆర్ సి సమావేశం నిర్వహించామని, గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలు పరిష్కరించామని అన్నారు.త్రాగు నీరు సమస్య, వీధి దీపాలు సమస్య పై ఈ సమావేశం లో చర్చించామని, రెండు సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా నీటిని నిల్వ చేసుకునే ట్యాంకుల కెపాసిటీ పెంచాలని నిర్ణయించామన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ నుంచి వచ్చే నీటిని రిజర్వ్ చేసుకునేందుకు వీలుగా అదనంగా కొన్ని ట్యాంకర్లను గుర్తించడం జరిగిందన్నారు. చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టిడ్కో ఇల్లు సమస్య పై అసెంబ్లీ సమావేశాల సమయంలో సంబంధిత శాఖల ముఖ్య అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని తీర్మానం చేసామన్నారు. సచివాలయాలలో ప్రింటర్స్ కొరత ఉన్నట్లుగా డి ఆర్ సి సమావేశంలో చర్చకు వచ్చిందని, అందుకు సంబంధించి టెండర్స్ ని పిలవడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లే విషయంలో సమస్యలు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, పోర్ట్, నేవల్, డాక్ యార్డ్ తదితర సంస్థల అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి జిల్లా అభివృద్ధి విషయంలో మోనిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. పారిశుధ్య కార్మికులు తక్కువుగా ఉన్నందున తాత్కాలిక పద్దతిలో సిబ్బందిని తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. విశాఖ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, దీనిని ఆర్థికంగానూ, ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, టూరిజంతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ తోపాటు సౌకర్యాలు పెంచాలని ఈ సమావేశంలో తీర్మానించామని తెలిపారు. జిఓ నెం.30 మరియు 45 విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. దీపం-2 పథకంలో లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖ నగర అభివృద్ధి కి అధికారులకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పోలవరంలో నీటిని నవంబర్ కు అనకాపల్లి వరకు తీసుకొస్తామని తెలిపారు. విశాఖ అభివృద్ధి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.
శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ, గత డి ఆర్ సి సమావేశంలో లేవనెత్తిన సమస్యలను జిల్లా ఇన్చార్ మంత్రి పరిష్కరించారని అన్నారు. సమీక్ష సమావేశాలు జరిగితే సమస్యలు పరిస్కారం అవుతాయని పేర్కొన్నారు. పత్రికా ప్రతినిధుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే శిరోధార్యం

### ఎమ్మెల్యే జూలకంటి





**మాచర్ల: సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వానికి శిరోధార్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన నూతన 108 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వాహనంలోని పరికరాల పనితీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక మొత్తంలో నిధులు కేటాయించి, అభివృద్ధికి, అత్యవసర సేవలకు ప్రాధాన్యతనిస్తున్నారని వెల్లడించారు. ఈ మధ్య జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రజల అత్యవసర వైద్య సేవల నిమిత్తం అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ తో కూడిన 108 అంబులెన్స్ వాహనం కావాలని కోరగా.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ నూతన వాహనాన్ని ప్రభుత్వాసుపత్రికి అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కేపీ చారి, డాక్టర్ ఉదయభాను, డాక్టర్ రేవతి, డాక్టర్ మురళీ, డాక్టర్ లావణ్య, డాక్టర్ రాణి, డాక్టర్ వంశీ, డాక్టర్ వివేక్, హెడ్ నర్స్ ఎమిలి ఫ్లోరెన్స్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**రెంటచింతల: సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
కూటమి పార్టీలలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. ఏపీ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలెప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావును ఎమ్మెల్యే అభినందించారు. శనివారం మండల పరిధిలో పర్యటిస్తున్న జూలకంటిని దుర్గారావు కలిసి, తన కష్టాన్ని గుర్తించి.., డైరెక్టర్ పదవికి సిఫార్సు చేసి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని వారి ఉన్నతికి కోసం ఉద్భవించిందని గుర్తు చేశారు. అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో నియోజకవర్గ స్థాయి వడ్డెర సామాజీకవర్గం పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తగ్గేదెలే అంటున్న కడప రెడ్డమ్మ..

**కడప, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**
మూడు దశాబ్దాల తర్వాత తొలిసారి కడప గడ్డ మీద టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గంలో పాగా వేయగలిగినా? ప్రస్తుతం కడప సెగ్మెంట్‌లో పార్టీ పరిస్థితి అయోమయంగా మారిందట. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి సైకిల్ గుర్తు మీద విజయం సాధించారు రెడ్డప్పగారి మాధవి. నాడు ఆమె గెలుపు కోసం కృషి.. నానా తంటాలు పడ్డ డివిజన్ ఇన్చార్జ్‌ల్లో ఎక్కువ మంది ఇప్పుడు ఎమ్మెల్యేకు శత్రువులుగా మారినట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కష్టించి పని చేసిన తమను కాదని, మాధవి కొత్త వ్యక్తులకు ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారంటూ మండిపడుతున్నారట డివిజన్ నాయకులు. ఎన్నికలకు ముందు కడప నగర అధ్యక్షుడితో పాటు పలు డివిజన్స్‌కు ఇన్చార్జ్‌లను నియమించింది టీడీపీ. కానీ? మాధవి ఎమ్మెల్యే అయ్యాక మొత్తం మేటర్ మారిపోయిందట. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా తనకు అనుకూలమైన వారిని మాత్రమే ఇన్చార్జ్ పోస్టుల్లో నియమించినట్టు చెప్పుకుంటున్నారు. అదే ఇప్పుడు కేడర్‌లో అయోమయానికి ప్రధాన కారణమైందట. మూడు దశాబ్దాల తర్వాత ఇక్కడ పార్టీ జెండా ఎగరేసినా? తమకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదని ద్వితీయ శ్రేణి నాయకులు ఆవేదన ఉన్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో



ఒడిదుడుకులు ఎదుర్కొన్న తమను కాదని కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆగ్రహంగా ఉన్నారట. నిన్న మొన్నటి వరకు కుర్చీ గోలతో వివాదాల్లోకి ఎక్కిన కడప ఎమ్మెల్యే? ఇప్పుడు మరో విషయంలో నేను మోనార్క్‌ని అంటున్నట్టు సమాచారం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో?తాను చెప్పిన వ్యక్తులే కడప కార్పొరేటర్లుగా పోటీ చేస్తారని ఆమె బహిరంగంగా అంటున్నారట. ఆ స్టేట్‌మెంట్స్ కారణంగా?టీడీపీలో వర్గ విభేదాలు పెరుగుతున్నాయ ంటున్నారు. అంతా ఆమె ఇష్టమేనా? పార్టీకంటూ ఒక నిర్ణయం ఉంటుంది కదా.. అంటూ స్థానిక తెలుగుదేశం నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమను కాదని కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై సీనియర్ నేతలు కూడా పెదవి విరుస్తున్నారు. కడప కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికల నిర్వహణ కోసం ఇక ఎప్పుడైనా? నోటిఫికేషన్ రావచ్చనుకుంటున్న టైంలో? ఎమ్మెల్యే వైఖరి చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే మాధవితో పాటు ఆమె భర్త, పార్టీ జిల్లా అధ్యక్షుడు వాసు నగరంలోని పలు డివిజన్స్‌లో పర్యటన చేస్తూ అప్పుడే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశారట. వాస్తవానికి మున్సిపల్ పాలక మండలికి ఇంకా ఏడు నెలల గడువుంది. ఆలోపే? రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో? అప్పుడే ఎన్నికల హడావిడి మొదలైంది. అదే సమయంలో మాధవి కూడా తాను చెప్పిన వ్యక్తులే అభ్యర్థులుగా ఉంటారని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. అలాగైతే?ఇన్నాళ్లు పార్టీని నమ్ముకుని పనిచేసిన తమ పరిస్థితి ఏంటన్నది పలువురు సీనియర్స్ క్వశ్చన్. పార్టీ ఆదేశాలు పాటించకుండా? తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పై అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని ద్వితీయ శ్రేణి టిడిపి నాయకులు భావిస్తున్నారట. కడప టీడీపీ హడావిడి, వర్గపోరుకు పార్టీ పెద్దలు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో చూడాలి

# కోళ్లకు అంతు చిక్కని వ్యాధి!

**విజయనగరం, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**
అప్పటివరకు ఆ కోళ్లు అటూ ఇటూ తిరుగుతున్నాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అంతుచిక్కని వ్యాధి తో చనిపోతున్నాయి కోళ్లు. దీంతో పౌల్ట్రీ ఫామ్ వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విజయనగరం జిల్లాలో కొత్తవలస మండలం విశాఖకు సరిహద్దు ప్రాంతంగా ఉంది. ఆ ప్రాంతంలో వందలాది కోళ్ల ఫారంలు ఉంటాయి. బ్రాయిలర్ కోళ్ల జోన్ గా కూడా ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట.. విశాఖ జిల్లాకు సంబంధించి కోటపాడు, దేవరపల్లి మండలాల్లో వందల సంఖ్యలో కోళ్ల ఫారం లు ఉంటాయి. అయితే గత వారం రోజులుగా లక్షల కోళ్ళు మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తోంది.రామలింగాపురం లోని ఓ కోళ్ల ఫారంలో రెండు రోజుల వ్యవధిలో 38వేల నాటు కోళ్లు చనిపోయాయి. దీంతో ఇది వైరస్ అని తేలిపోయింది. ముందుగా బ్రాయిలర్ కోళ్లు లక్షలాదిగా చనిపోయాయి. ఇప్పుడు ఆ వైరస్ నాటు కోళ్లకు సైతం సోకింది. దీంతో ఫారంలలో కోళ్లు చనిపోవడంతో ఖాళీగా కనిపిస్తున్నాయి. రామలింగా పురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారం పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతున్నాడు. అవన్నీ చనిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వాస్తవానికి బ్రాయిలర్ కోళ్లతో పోల్చుకుంటే నాటు కోళ్లు వ్యాధులకు తట్టుకుంటాయి. అటువంటి కోళ్లు ఇప్పుడు మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.సాధారణంగా డిసెంబరు, జనవరిలో కోళ్లు చలికి తట్టుకోలేవు. ఆ సమయంలో ఎక్కువగా చనిపోతుంటాయి. లక్ష కోళ్ళు ఉన్న ఫారంలో 20 నుంచి 50 కోళ్లు ప్రతిరోజు చనిపోవడం సర్వసాధారణం. కానీ అంతకుమించి చనిపోతే మాత్రం ఆలోచించదగ్గ విషయం. కోళ్ల ఫారం నిర్వహకులు దాదాపు 20 వరకు వ్యాక్సినేషన్లు చేస్తారు. ఐ డ్రాప్స్ సైతం వేస్తారు. కానీ ఇప్పుడు అంత చిక్కని వైరస్ తో కోళ్లు చనిపోతుండడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు. చనిపోయిన కోళ్లకు సంబంధించి శాంపిల్స్ ను సేకరించారు. విజయవాడ ల్యాబ్ కు పంపించారు. అక్కడ నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్లను శు భ్రం చేయాలంటున్నారు అధికారులు. వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని సూచిస్తున్నారు. అయితే ఒకేసారి లక్షల కోళ్లు మృత్యువాత చెందడంతో కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఇక్కడి కోళ్ల ఫారాలు ప్రముఖ కంపెనీల హేచరీలతో ఒప్పందం చేసుకుంటాయి. కోడి పిల్లలతో పాటు దాణాను కూడా అందిస్తాయి. అయితే ప్రస్తుతం కోడి ఉత్పత్తి అవుతున్న తరుణంలో ఈ వైరస్ రావడంతో భారీగా నష్టపోయారు ఫారం యజమానులు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అమెరికా యూ టర్న్ దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**
భారత్‌పై సుంకాలు విధించినందుకు డొనాల్డ్ ట్రంప్ మనోవేదనకు గురవుతున్నారు. భారత్‌తో పాటు చైనాకు అమెరికా దూరమయ్యాయని, చైనాకు దగ్గరయ్యాయని మధనపడుతున్నారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీఓ సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్.సుంకాలతో దెబ్బతీసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ దూరమయినందుకు బాధపడుతున్నారు. భారత్‌తో పాటు రష్యా తమకు దూరమైనట్టు అని భావిస్తునట్టు తెలిపారు. చైనాకు ఈ రెండు దేశాలు దగ్గరయ్యాయని అన్నారు. ఇటీవల చైనాలో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్. మూడు దేశాల మధ్య మైత్రీ చాలా కాలం కొనసాగుతుందని భావిస్తునట్టు పేర్కొన్నారు ట్రంప్. టియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సుంకాలకు విరుగుడుపై లోతుగా చర్చించారు. దీనిపై స్పందించారు ట్రంప్.'భారత్, రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తుందని చాలా నిరాశ చెందాను. నేను వారికి ఆ విషయాన్ని తెలియజేశాను. మేము భారతదేశంపై చాలా పెద్ద సుంకం విధించాము. 50 శాతం సుంకం, చాలా ఎక్కువ సుంకం." అంటూ ట్రంప ప్రశ్చాత్తాపపడుతున్నారు. భారత్‌పై సుంకాలు విధించినందుకు లోలోన ఆయన బాధపడుతున్నారు. తన తీరు తోనే బద్దశత్రువులైన భారత్, చైనాలో ఏకమైనట్టు ట్రంప్



ఆవేదన చెందుతున్నట్టు తెలుస్తోంది. భారత్, రష్యా, చైనా లాంటి శక్తివంతమైన దేశాలు ఏకం కావడం అమెరికాకు చాలా నష్టమనే భావన ఆ దేశం లోని పలువురు ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.తనపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ""నేను నరేంద్ర మోదీతో చాలా బాగా కలిసిపోతాను. ఆయన చాలా గొప్పవాడు. ఆయన రెండు నెలల క్రితం ఇక్కడి వచ్చి వెళ్లారు" అని ట్రంప్ అన్నారు. భారతదేశం మరియు అమెరికా మధ్య "చాలా ప్రత్యేకమైన సంబంధం" ను అధ్యక్షుడు పునరుద్ఘాటించారు, అప్పుడప్పుడు విభేదాలు ఉన్నప్పటికీ తాను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఎల్లప్పుడూ స్నేహితులుగా" ఉంటామని స్పష్టం చేశారు.భారతదేశంతో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు అడిగినప్పుడు, "నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. భారత ప్రధాని మోదీతో స్నేహంగా ఉంటాను. ఆయన గొప్ప ప్రధానమంత్రి. నేను ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటాను, కానీ ఈ ప్రత్యేక సమయంలో ఆయన ఏమి చేస్తున్నారో నాకు నచ్చడం లేదు. కానీ భారతదేశం-అమెరికా మధ్య చాలా ప్రత్యేకమైన సంబంధం ఉంది. చింతించాల్సిన అవసరం లేదు. మనకు అప్పుడప్పుడు ఇలాంటి క్షణాలు ఉంటాయి." అంటూ పేర్కొన్నారు.డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "ఈ పోస్ట్‌పై ప్రస్తుతానికి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేను" అని అన్నారు. ఇదిలావుంటే, గత నెలలో న్యూఢిల్లీపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల తర్వాత భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు సంవత్సరాలలో అత్యంత కనిష్ట స్థాయికి దిగజారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై భారత్‌పై అమెరికా 25 శాతం బేస్ సుంకాలను, మరో 25 శాతం లెవీని విధించింది.అమెరికాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సీఈవోలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. వైట్‌హౌస్‌లో మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. దీనికి టిమ్‌కుక్, సుందర్ పిచాయ్, జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలో పెట్టుబడుల గురించి ట్రంప్ వారిని సూటిగా ప్రశ్నించారు. ఇన్నాళ్లూ మీరు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి..ఎంత పెట్టుబడి పెడతారు? అంటూ యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు.

# తటస్థ ఎంపీలపై ఎన్డీఏ గురి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్**
ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా సిద్ధమైంది. ఈ నెల 9న ఈ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరపున జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. సంఖ్యాబలం పరంగా ఎన్డీఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తెలుగు వ్యక్తి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బరిలోకి దింపడం ద్వారా ఇండియా కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతానికి ఎన్డీఏకు గెలుపునకు అవసరమైన సంఖ్యాబలం ఉన్నప్పటికీ, క్రాస్-ఓటింగ్ జరగకుండా, చెల్లని ఓట్లను నిరోధించడానికి ఎన్డీఏ జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రధానంగా ఈ ఎన్నికలో బీజేపీకి సొంతంగా పూర్తి మెజారిటీ లేకపోవడంతో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జేడీయూ, శివసేన, జేడీఎస్, అప్నాదళ్, ఎల్‌జేపీ వంటి పార్టీల మద్దతు తప్పనిసరిగా మారింది.ఓటింగ్ ప్రక్రియపై శిక్షణ: సెప్టెంబర్ 6-8 వరకు ఎన్డీఏ ఎంపీలకు ఓటింగ్ ప్రక్రియపై శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నారు. బ్యాలెట్‌ను సరిగ్గా ఎలా మార్క్ చేయాలి, ఎన్నికల అధికారి ఇచ్చిన పెన్నునే ఎలా ఉపయోగించాలి, బ్యాలెట్‌ను సరిగ్గా మడతపెట్టడం వంటి విషయాలను వారికి వివరిస్తారు. ఎన్డీఏ ఎంపీలందరూ తప్పకుండా ఓటు వేసేలా చూసేందుకు కేంద్ర మంత్రులు, ఎంపీలను రాష్ట్రాల వారీగా నియమించారు. గెలుపునకు



అవసరమైన 391 ఓట్ల కంటే ఎక్కువ, అంటే 436 ఓట్లు తమకు వచ్చే అవకాశం ఉందని ఎన్డీఏ అంచనా వేస్తోంది. వైసీపీ ఇప్పటికే మద్దతు ప్రకటించగా, తటస్థ పార్టీలైన బిజూ జనతాదళ్ (బీజేడీ), బీఆర్‌ఎస్ మద్దతు కోసం కూడా ఎన్డీఏ ప్రయత్నిస్తోంది.సంఖ్యాబలం లేనప్పటికీ ఇండియా కూటమి తమ అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సుదర్శన్ రెడ్డి ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ అంతరాత్మ ప్రబోధానికి అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయన ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో పర్యటించి ఇండియా కూటమి పార్టీల మద్దతు కోరారు. చాలా విపక్ష పార్టీల అధినేతలు తమ మద్దతు ఆయనకేనని ప్రకటించాయి.ఈ ఎన్నికలో మొత్తం 782 మంది ఎంపీలు ఓటు వేయడానికి అర్హులు. పూర్తి ఓటింగ్ జరిగితే గెలుపునకు కనీసం 392 ఓట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఇరు కూటములు తమ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ప్రధాని మోదీ కూడా సెప్టెంబర్ 8న ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. ఈ ఎన్నికలు భారత రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారనున్నాయి.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

# జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక...

**కడప, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు. అంటే కనీసం పందొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో పదకొండు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వైసీపీ నుంచి గెలవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి పార్టీ లు చెబుతుంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా దక్కితేనే ప్రజాసమస్యలపై చర్చించడానికి అవసరమైన సమయం దక్కుతుందని వైసీపీ వాదిస్తుంది. తమ గొంతు వినిపించని సభలో తాము ఎందుకు రావాలంటూ వైసీపీ ప్రశ్నిస్తుంది. అయితే ఈసారి ఖచ్చితంగా జగన్ తో పాటు ఎమ్మెల్యేలందరూ హాజరు కావాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశముంది. టీడీపీలో హాట్ టాపిక్ అరవై రోజులు వరసగా... ఒక సభ్యుడు వరసగా అరవై సమావేశ దినాలు గైర్హాజరయితే ఆ సభ్యుడు తన ఎమ్మెల్యే పదవి కోల్పోయే అవకాశముంది. ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ అధికారం రాజ్యాంగంలో శాసనసభకు ఉంది. అయితే జగన్ మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుంది. లేకపోతే పులివెందులకు ఉప ఎన్నికలు రావడం ఖాయంగా



కనిపిస్తుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ శాసనసభ సమావేశాలకు హాజరవుతారా? లేక ఉప ఎన్నికల్లో తేల్చుకుందామని జగన్ గైర్హాజరవుతారా? అన్నది చూడాల్సి ఉంది. జగన్ పంతానికి పోతే పదవికే ప్రమాదం సంభవిస్తుంది. రాజీ పడితే సభలో ఏం జరుగుతుందన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనసభకు హాజరైతే మాత్రం సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశముంది.

# పదే పదే చెబుతున్నా..మార్పు ఎక్కడ...

**విజయవాడ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వంపై వచ్చే విమర్శలకునేతలు స్పందించడం లేదు. నిజంగా టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, అధికార పార్టీ ప్రతినిధులు యాక్టివ్ గా లేకపోవడానికి కారణాలేంటి? అన్నదానిపై పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏడాది కాలమే అయింది. అయినా సరే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చాలా వరకూ చంద్రబాబు గ్రౌండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నారు. లబ్దిదారుల ఇళ్లకు వెళుతున్నారు. అదే సమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కూడా చంద్రబాబు సమావేశమవుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పాటు, అనేక అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను పదే పదే ప్రస్తావిస్తున్నప్పటికీ నేతలకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. కేవలం ఒకరిద్దరు మంత్రులు, కొందరు నాయకులు మాత్రమే వైసీపీ విమర్శలకు రియాక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న విమర్శలపై కూడా నేతలు స్పందించడం లేదు. ఉదాహరణకు ఇటీవల చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించారు. కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీటిని విడుదల చేశారు. అయితే వైసీపీ సోషల్ మీడియాలో ఇది సినిమా సెట్టింగ్ అని, చంద్రబాబు వెళ్లి పోయిన తర్వాత నీరు మాయమయిందన్న పోస్టింగ్ లు పెద్దయెత్తున కనిపించాయి. బోయపాటి శ్రీను ఫొటోతో రూపొందించిన పోస్టింగ్ లు వైరల్ అయ్యాయి. అయినా చిత్తూరు జిల్లా నేతలు ఎవరూ దీనిపై ఖండించలేదు. అదే సమయంలో యూరియా కొరతపై ఈ నెల 9వ తేదీన వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమానికి దిగుతుంది. కానీ టీడీపీ నుంచి ఎవరూ పెద్దగా స్పందించలేదు. అంతెందుకు ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రెండు రోజుల క్రితమే దీనిపై స్పందించారు. మిగిలిన మంత్రులు కూడా యూరియా కొరత లేదని చెప్పే ప్రయత్నం చేయలేదు. దీంతో పాటు సూపర్ సిక్స్ హామీలపై



కూడా వైసీపీ విమర్శలు చేస్తున్నా అందుకు ధీటుగా నేతలు స్పందించడం లేదు. చంద్రబాబు నాయుడు పదే పదే హెచ్చరిస్తున్నా ఫలితం లేకుండా పోయింది. మంత్రులు, అధికార ప్రతినిధులు, నేతల్లో నిరాసక్తతకు గల కారణాలేంటన్నది అంతుచిక్కకుండా ఉందంటున్నారు టీడీపీ అభిమానులు. ఇప్పటికైనా చంద్రబాబు హెచ్చరికలు పనిచేస్తాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# ఓటింగ్ ద్వారా ఐకాన్ ఎంపిక...

**విజయవాడ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిని విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఓ ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమరావతికి ప్రత్యేక గుర్తింపు కలిగించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే నాలుగు ప్రత్యేక డిజైన్లు ఎంపిక చేసి, వాటిలో ఒకదానిని ఎంపిక చేసేందుకు ప్రజల ఓటింగ్‌కు అవకాశం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ కేబుల్ బ్రిడ్జి డిజైన్లు ఆధునిక ఇంజినీరింగ్ శైలితో పాటు కూచిపూడి కళను మిళితం చేసింది. ఎంపిక చేసిన నాలుగు నమూనాల్లో 3 కూచిపూడి నృత్య శైలిని ప్రతిబింబిస్తే, ఒక డిజైన్ అమరావతిని సూచించేలా ఆంగ్ల అక్షరం 'ం' ఆకారంలో ఉంది. ఇవన్నీ అమరావతికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికే రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి డిజైన్‌ను డిసైడ్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం ఏపీ ప్రజలకే కల్పించింది

కేబుల్ బ్రిడ్జి

ఆప్షన్ 1 కూచిపూడి నృత్యంలో, హస్త ముద్రలా ఉండే, రేడియేటింగ్ కేబుల్ బ్రిడ్జి. ఇంజనీరింగ్ ను, కళను కలగలిపి నిర్మించే బలమైన ఐకానిక్ వంతెన (కూచిపూడి హస్త ముద్రను ఎంపిక చేయండి)ఆప్షన్ 2 ఎరుపు, తెలుపు రంగుల్లో జంట పైలాన్లుతో మన సంస్కృతికి, అదృష్టానికి చిహ్నంగా. స్వస్తిక హస్త భంగిమలో ఉండే, కూచిపూడి డాన్స్ బ్రిడ్జి (కూచిపూడి స్వస్తిక హస్త భంగిమను ఎంపిక చేయండి)ఆప్షన్అమరావతి లోగో ం ఆకారంలో, అభయ ముద్రలో శాంతికి చిహ్నంగా ఉండే ఐకానిక్ వంతెన (అమరావతి లోగో ం ఆకారంలో, అభయ ముద్రను ఎంపిక చేయండి)ఆప్షన్ 4 కూచిపూడి నృత్యంలోని కపోత ముద్రలో, చేతులు ఎత్తి అభివాదం చేస్తున్నట్లుండే ఐకానిక్ వంతెన (కూచిపూడి కపోత ముద్రను ఎంపిక చేయండి)

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్....

**తిరుపతి, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్** లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్ట్స్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కుంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాలో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కువగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమీా జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , అన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాదరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ



తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

## మోడీతో లోకేశ్ భేటీలు..

# కథ అదేనా



**విజయవాడ, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్ :** ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబు తో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులకు కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోడీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్. గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బంగారం, వెండి ధరలు తగ్గుతాయా

**ముంబై, సెప్టెంబర్ 6, లక్ష్యం న్యూస్** బుధవారం జరిగిన 56వ సమావేశంలో జీఎస్టీ కౌన్సిల్ తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. జీఎస్టీని ప్రస్తుత నాలుగు–శ్లాబ్ నిర్మాణం 5, 12, 18, 28 శాతం నుండి 5, 18 శాతం రెండు–శ్లాబ్ నిర్మాణానికి కుదించారు. కానీ, హై–ఎండ్ కార్లు, పొగాకు, సిగరెట్లు వంటి కొన్ని ఎంపిక చేసిన వస్తువులకు ప్రత్యేక 40 శాతం స్లాబ్ ప్రవేశపెట్టారు. ఈ కొత్త జీఎస్టీరేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తాయి.జూలై 1, 2017న ప్రవేశపెట్టినప్పటి నుండి జీఎస్టీ వ్యవస్థ అతిపెద్ద సంస్కరణను చూసింది. చాలా రోజువారీ గృహావసర వస్తువులు తక్కువ పన్ను శ్లాబులలోకి వచ్చే అవకాశం ఉంది, కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత చౌకగా ఉంటాయి. జీఎస్టీ స్లాబ్ మార్పుల తర్వాత బంగారం, వెండిపై జీఎస్టీ రేటు మారలేదు.బంగారం, వెండి ఆభరణాలపై జీఎస్టీ 3 శాతం వద్దే ఉంది. తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం ఉంటుంది. అదే సమయంలో బంగారు నాణేలు, కడ్డీలు 3 శాతం జీఎస్టీని కలిగి ఉంటాయి. అందువల్ల జీఎస్టీ 2.0 సంస్కరణలు బులియన్ల డిమాండ్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపవు. మీరు భారతదేశంలో 10 గ్రాముల బంగారు ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు, మీరు బంగారం విలువపై 3 శాతం జీఎస్టీ, తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం జీఎస్టీ చెల్లిస్తారు.

# సీనియర్ జర్నలిస్ట్

## ఓరుగంటి కు ఘన సన్మానం.



**మాచర్ల : సెప్టెంబర్ 06 శనివారం ( లక్ష్యం న్యూస్ )** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు వాసవి వారోత్సవాల భాగంగా శనివారం సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటీచెన్నకేశవరావును వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ, భవనారి సత్యనారాయణ, సభ్యులు మేడంనాగేశ్వరావు, తిరువీధుల వెంకట నాగేశ్వరావు, బత్తుల వీరబ్రహ్మం, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, పందిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO